# కరీంనగర్ వార్త

శనివారం 26, నవంబర్ 2022 | 16 పేజీలు


## అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా
# నమోదు చేసుకోవాలి

- ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం
- కలెక్టర్ ఆర్.వి. కర్ణన్



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 26,27, డిసెంబర్ 3,4, తేదిలలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాలను కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

16లో...




## గాడితప్పుతున్న
# 'పుర'పాలన

- మున్సిపాలిటీలలో ఎవరి ఇష్టం వారిదే
- పట్టించుకోని పాలకవర్గం, ప్రతిపక్షం
- కార్యాలయాలు చుట్టు తిరుగుతున్న ధరఖాస్తుదారులు
- చేయి తడపనిదే కదలని ఫైళ్లు, కాని పనులు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న పట్టణాల ప్రజలు



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వంలో పురపాలక సంఘాలు పారదర్శకంగా పరిపాలన చేస్తూ, ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని సూచించారు. పట్టణాలను అభివృద్ధి చేస్తూ ప్రజల మన్ననలను పొందాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అనేక సార్లు పురపాక సంఘాల, చైర్మన్లకు, కౌన్సిలర్లకు, అధికారులకు అనేక సమావేశాలలో తెలిపారు. అయినా జగిత్యాలలోని 5 మున్సిపాలిటీలలో ఎలాంటి మార్పులు రావడం లేదు. జగిత్యాల జిల్లాలో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి 5 మున్సిపాలిటీలు ఉన్నాయి.

2లో




## కాసుల కక్కుర్తితో
# మెడిసిన్ అమ్మకాలు

- గడువు తేదీ ముగిసిన మందుల అమ్మకాలు
- మామూళ్ళ మత్తులో అధికారులు
- మెడికల్ మాఫియాను కట్టడి చేయాలంటున్న ప్రజలు

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** కాసుల కక్కుర్తిలో కొందరు మెడికల్ షాపు యజమానులు గడువు ముగిసిన మందులు విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ప్రజల ఆరోగ్యం కన్నా పైసలే మిన్న అనుకుంటున్న మెడికల్ షాపు యజమానులు. సిరిసిల్ల పట్టణంలో మెడికల్ మాఫియాకు అడ్డుకట్ట లేకుండా పోయింది. స్థానికంగా ప్రతి గల్లీలో ప్రధాన రహదారుల వెంట మెడికల్ స్టోర్లు ఇష్టారాజ్యంగా వెలిశాయి. ఆర్ఎంపి డాక్టర్లు కూడా నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ స్టోర్లు నిర్వహిస్తున్నారు. వీటి నియంత్రణ ప్రభుత్వ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో మెడికల్ స్టోర్‌లో గడువు తేదీ ముగిసిన మందులను రోగులకు అంటగడుతూ కోట్లకు పడగలెత్తుతున్నారు.

2వ పేజీలో...

# శ్రీ చైతన్య విద్యా సంస్థల దాష్టికం

- డస్టర్‌తో విద్యార్థిపై దాడి చేసిన టీచర్ - ప్రశ్నించిన తల్లిపై స్కూల్ యాజమాన్యం దాడి

**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:** ప్రైవేట్ విద్యాసంస్థల ఆగడాలు రోజురోజుకు శృతిమించుతున్నాయి. కరీంనగర్ జిల్లాలోని ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజుల దోపిడి ఒకవైపు మరోవైపు విద్యార్థులను మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వావిలాలపల్లి శ్రీ చైతన్య స్కూల్లో నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థి జయంత్‌పై ఉపాధ్యాయుడు దాడి చేయడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. విద్యార్థి హోమ్ వర్క్ చేయలేదని, నోట్ బుక్ తీసుకురాలేదని శ్రీ చైతన్య స్కూల్ ఉపాధ్యాయుడు





2వ పేజీలో...

విద్యార్థి జయంత్ పై డస్టర్‌తో దాడి చేయగా తలకు గాయమై స్పృహ కోల్పోయాడు. దీంతో యాజమాన్యం ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కి తరలించి తల్లిదండ్రులకు సమాచారం అందించారు.

# ఈ డ్యూటీ మాకొద్దు

- పోడు భూముల విధులు వద్దంటున్న పంచాయతీ కార్యదర్శులు
- భయం భయంగా విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు
- ఇప్పటికే గ్రామంలో పనుల తీరిక లేక సతమతం
- పోడు భూముల ఎంపిక ప్రక్రియలో తమ పాత్రలేదంటున్న కార్యదర్శులు
- పోడు భూమి కోసం గతంలో కార్యదర్శి పై దాడి

**కోనరావుపేట,ప్రభాతవార్త:** పోడు భూముల గ్రామ సభలో అర్హులైనా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో కార్యదర్శుల విధులు కత్తిసాములగా తయారైంది. పోడు భూములు చేస్తున్న వారిని గుర్తించి, వారి పూర్తి నివేధిక ప్రభుత్వానికి పంపించే విధానంలో గ్రామ పంచాయతీ అవరణలో గ్రామ సభలు నిర్వహించి, ఎమైనా అభ్యంతరాలు, సమస్యలుంటే గ్రామ సభలో చర్చించడం జరుగుతుంది.

2 లో..



# గాడితప్పుతున్న 'పుర'పాలన

మొదటి పేజీ తరువాయి...

జగిత్యాల మున్సిపాలిటీలో 48 వార్డులు ఉన్నాయి. జగిత్యాల మున్సిపల్ పాలక వర్గం ఏర్పడి వచ్చే జనవరికి 3 సంవత్సరాలు కావస్తుంది. కాగా నూతన పాలకవర్గం ప్రారంభం నాటినుండే కౌన్సిలర్లు,చైర్మన్లు లక్షలు, కోట్లు రూపాయలు ఎన్నికలలో ఖర్చు పెట్టి వచ్చామనే దృష్ట కోనంతో చూస్తూ ఏ రకంగా నైనా ఆ డబ్బులు సంపాదించుకోవాలని తపనతోనే ఉన్నారు తప్ప ప్రజా సంక్షేమం,ప్రజల అవసరాలకు పాటుపడుదాం అని ఏ ఒక్క నాయకుడు లేకపోవడం గమనార్హం. కొన్ని వార్డులలో ప్రతి పనికి, భవన నిర్మాణ అనుమతులకు, దేనికైన చేయి తడపనిదే పనులు కావడం లేదని ఆయా పట్టణాలలోని అనేక మంది ఆరోపిస్తున్నారు. అంతే కాకుండా జగిత్యాల మున్సిపాలీటీలో అధికారపార్టీ పాలక వర్గ సభ్యుల మధ్య బేదాభిప్రాయలు మొదటి నుండే ఉన్నాయని అవి ఇప్పుడు ఎక్కువై ఘర్షణలు మున్సిపల్ కమీషనర్‌కు ఫిర్యాదుల వరకు వెళ్లడం సరికాదని పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఆయా మున్సిపాలిటీలలో పాలకవర్గ సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు సక్రమంగా లేక పోవడంతో అధికారులపై అజామయిషీ కరువై ఆయా డిపార్ట్‌మెంట్ అధికారులు అవసరానికి మున్సిపల్ కార్యాలయాలకు వచ్చిన ధరఖస్తుదారుల వద్ద అందినకాడికి దండుకుంటున్నారని తెలుస్తోంది. జిల్లాలోని 5 మున్సిపాల్టీలలో టౌన్ ప్లానింగ్ శాఖలో దళారులే రాజ్యమేలుతున్నారు. ఇళ్లు పర్మిషన్ కావాలంటే సంభందిత కౌన్సిలర్ అనుమతి ఉండాలి,అలాగే కొందరు కౌన్సిలర్లు వాల్లకు ఇచ్చేది ఇవ్వనిదే ఆయా భవనాలకు అనుమతులు రావు, కొందరు కౌన్సిలర్లు ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపనలు వస్తున్నాయి. సంభందిత అధికారులు అంతే వారికి అందేది అందక పోతే ఆ ఇంటి అనుమతుల సంభందించిన ఫైల్ నెలల తరబడి కార్యాలయంలోనే ఉంటుందని అనేక మంది ఆరోపిస్తున్నారు.అంతే కాకుండా రెవెన్యూ శాఖలో కూడ అంతే ట్యాక్స్ వసూళ్లలో అవకతవకలు, ఇంటి యజమాని ఇంటి నిర్మాణానికై సెల్ఫ్ అసెస్‌మెంట్ బయట చేసుకుంటే అనుమతులు త్వరగా రావడం లేదని, మున్సిపల్ కార్యాలయంలో కంప్యూటర్ సెక్షన్‌లో చేసుకుంటే అనుమతులు త్వరగా వస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. అసెస్‌మేంట్ కాఫిని తీసుకొని ఆ ఇంటి యజమాని దగ్గరకు కొలతలకై విచారణకు వచ్చి కొలతలు తప్పుగా ఉన్నాయని మార్పులు చేయాలని ఇంటి నిర్మాణ అనుమతులు నిలిపి వేస్తామని ధభాయించి డబ్బులు వసూలు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.ఇక అకౌంట్ సెక్షన్ లో బిల్లులు పూర్తికాకముందే కొన్ని డిపార్ట్ మెంటులకు చెక్కులు ఇస్తున్నట్లు సమాచారం, పూర్తి స్థాయిలో ఫైల్ అకౌంట్ సెక్షన్ రాకముందే కొందరి ఆదేశాలతో చెక్కులు విడుదల చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అలాగే ఇంజనీరింగ్ శాఖలో అవినీతి రాజ్యమేలుతుంది అని చెప్పవచ్చు. ప్రతి మున్సిపాల్టీలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి రోడ్లు, డ్రైనేజిలు,కల్వార్టులు ఇలా అనేక నిర్మాణ పనులు చేపడుతున్నా విషయం తెలిసిందే. కాగా చేపడుతున్న నిర్మాణ పనులలో క్వాలీటి కంట్రోల్ టెస్టులు చేయడం కాని, నాణ్యత ప్రమాణాలు లేక, క్యూరింగ్ చేయక పోవడంతో అనేక ప్రాంతాలలో డ్రైనేజిలు,మురికి కాల్వలు,రోడ్లు నిర్మించిన కోద్ది రోజులలోనే కూలి పోవడం, పగిలి పోవడం అనేక ప్రాంతాలలో చూస్తున్నాం. సంబందిత వ్యక్తులకు పర్సెంటేజిలు ముట్టడంతేనే అటువైపు కన్నెత్తి చూడడం లేదని, తనిఖీలు నిర్వహించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. మున్సిపాల్టిలలో సానిటేషన్ విషయానికి వస్తే అందిన కాడికి దోచుకుంటు ప్రభుత్వాదాయానికి గండి కొడుతున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్మికుల విషయంలో ఎంతమంది పనికి వస్తున్నారు.ఎ ప్రాంతంలో చేస్తున్నారు. అనే లెక్కలు కూడ సక్రమంగా లేక పోవడం గమనార్హం. వాహనాలు ఏఏ వాహనాలు పనిచేస్తున్నాయి.ఏ వాహనంలో ఎంత డిజిల్ పోస్తున్నారు అనే విషయంలో అనేక అక్రమాలు అవకతవకలు జరుతున్నాయని, ఏవాహనం రిపేరు ఖర్చు ఎంత అయిందని సక్రమంగా తెతలుపడం లేదని కార్మికుల విషయంలో, వాహనాల డిజిల్ విషమంలో అనేక అవకతవకలు జరుగున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇక హరితహరంలో నైతే చెప్పలేని అవినీతి జగిత్యాలజిల్లాలో జరిగిందని బహటంగానే అనేక మంది చెబుతున్న విషయం తెలిసిందే. ప్రభుత్వం హరితహరం విషయంలో కోట్లలో డబ్బులు ఖర్చు చేసినప్పటికి జగిత్యాలలో మొక్కలు లేవు, వాటి లెక్కలు లేవు అన్న చందంగా ఉన్నదని పలువురు ఆరోపిస్తున్నారు. నర్సరీలు ఏర్పాటు చేసినారు. వాటిలో ఎన్ని మొక్కలు పెంచుతున్నారు. వాటిని తీసికెల్లి ఎక్కడెక్కడ పెట్టినారు అనే లెక్కలు లేవు, ఇతర ప్రాంతాలనుండి మొక్కలు కొనుగోలు చేసినారు కాని వాటిని వార్డులలో పెట్టక పోవడం గమనార్హం, అంతేకాకుండా వార్డులలో గుంతలు తవ్వినట్లు, మొక్కలు పెట్టినట్లు, ఎర్రమట్టి తెచ్చినట్లు, ట్రీ గార్డులు ఏర్పాటు చేసినట్లు రికార్డులలో రాసినారు కాని వార్డులలో మాత్రం మొక్కలు పెట్టలేదని ఇట్టి విషయం సంభందిత అదికారులను అనేక మార్లు కలిసి ఫిర్యాదుచేసిన ఎలాంటి ఫలితం లేదని ఆయా వార్డుల కౌన్సిలర్లే ఆరోపిస్తున్నారు. హరితహరంలో కోట్లలో కుంబకోణం జరిగిందని పలువురు ఆరోపించడం గమనార్హం. ప్రభుత్వం కోట్లు ఖర్చుపెట్టి పట్టణాలు అభివృద్ధి చెందాలని పదే పదే చెపుతున్నప్పటికి, జగిత్యాల జిల్లాలోని పురపాలక సంఘాలలో ప్రతి విభాగంలో ఇంత అవినీతి అక్రమాలు జరుగుతూ, అంతంత మాత్రమే అభివృద్ధి జరుగుతున్న సంబందిత ప్రజాప్రతినిదులు,అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం ఎంతవరకు సంమంజసమని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైన అధికారులు, ప్రజాప్రతినిధులు జగిత్యాల జిల్లాలోని మున్సిపాల్టీలలో జరుగుతున్న అవినీతి అక్రమాలు, అరికట్టి ప్రభుత్వం చెపుతున్న విధంగా ప్రజలకు పారదర్శకంగా పరిపాలన అందజేస్తూ, అభివృద్ధికి బాటలు వేయాలని పలువురు పేర్కొంటున్నారు.

# ఈ డ్యూటీ మాకొద్దు

మొదటి పేజీ తరువాయి...

ఇందులో గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమక్షంలో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుంది. గ్రామంలో 15 మంది సభ్యులతో కూడిన కమిటీ సమక్షంలో పోడు భూముల అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుంది. కానీ ఇక్కడ గ్రామ సభలు నిర్వహించే సమయంలో పంచాయతీ కార్యదర్శులను పై స్థానికులు నానా దుర్భాషలాడుడు, చంపుతామని బెదిరింపులకు పాల్పడడం లాంటి సంఘటనలు చోటు చేసుకున్నారు. కొద్ది రోజుల క్రితం ఊరుతండా పంచాయతీ కార్యదర్శి రమేష్ పై అదేగ్రామానికి చెందిన సాగర్ అనే వ్యక్తి దాడి చేసి గాయపరిచాడు. ఈ విషయమై కార్యదర్శి పోలీసులకు ఫిర్యాదు చేయగా, దాడి చేసిన వ్యక్తి ముందస్తు బెయిల్ తీసుకున్న సంఘటనలు ఉన్నాయి. అదేవిధంగా మూడు రోజుల క్రితం ఖమ్మంలో ఫారెస్ట్ రెంజ్ ఆఫీసర్ విధులు నిర్వహిస్తుండగానే గొడ్డలి దాడి చేసి హత్య చేసిన సంఘటనతో పంచాయతీ కార్యదర్శుల్లో ప్రాణ భయం నెలకొంది.దీంతో పోడు భూముల డ్యూటీ నుంచి తమను మినహాయించాలని వేడుకుంటున్నారు. కోనరావుపేట మండలంలో 28 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గిరిజన ప్రాంతాల్లో మాత్రం ఊరు తండా,గోవిందరావుపేట,అజ్మీర తండా, వట్టిమల్ల గొల్లపల్లి, భూక్యరెడ్డి తండా, కమ్మరిపేట తండా పోడు భూముల సాగు ఎక్కువగా ఉంటుంది. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులకు ప్రాణభయం ఉందనీ, తమను ఈ డ్యూటీ నుంచి తొలగించాలని జడ్పీ చైర్‌పర్సన్ అరుణ,ఎంపీపీ చంద్రయ్యల ముందుకు గోడు వెల్లబోసుకున్నారు. ఇప్పటికే గ్రామాలభివృద్ధిలో నిరంతరం బీజీగా ఉంటున్న తమకు సంబంధం లేని పోడు భూముల అర్హులైనా వ్యక్తులను ఎంపిక నుంచి తమను మినహాయించాలని కార్యదర్శులు కోరుతున్నారు.





భయం భయంగా రోజు విధలకు వెళ్లలేకపోతున్నామని, తమ న్యాయమైనా డిమాండ్‌ను జిల్లా కలెక్టర్ అనురాగ్‌జయంతి సానుకులంగా స్పందించి పరిష్కరించాలని కార్యదర్శులు కోరుతున్నారు.

**పోడు భూముల డ్యూటీ నుంచి మినహాయించాలి**

**అనిల్, మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు కోనరావుపేట**



గిరిజన తండాల్లో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులకు పోడు భూముల అర్హులైనా లబ్ధిదారుల ఎంపిక నుంచి మినహామించాలి. ఇప్పటికే గ్రామాల్లో పలు అభివృద్ధి పనుల్లో బీజీగా ఉంటున్న కార్యదర్శులకు, అదనంగా సంబంధం లేని పోడు భూముల ఎంపిక ప్రక్రియ కోసం కార్యదర్శులను ఇబ్బందులకు గురి చేయద్దు.

**భయం భయంగా విధులు నిర్వహిస్తున్నాం**

**రమేష్, ఊరు తండా పంచాయతీ కార్యదర్శి**



పోడు భూముల ఎంపిక ప్రక్రియలో భాగంగా తమకు అదనంగా డ్యూటీ వేయడం సరికాదు.గ్రామ సభలు నిర్వహించిన సమయంలో కొందరు వ్యక్తులు నానా దుర్భాషలు అడుతూ, బెదిరింపులకు పాల్పడుతున్నారు.తన పై వ్యక్తి దాడి చేసి కూడా సంఘటనలు ఉన్నాయి. రోజు భయం భయంగా డ్యూటీ చేస్తున్నాం. తమకు పోడు భూముల డ్యూటీని వేయకుండా చర్యలు తీసుకోవాలి.తమ ప్రాణాలకు హానీ జరుగకుండా ఉన్నతాధికారులు చొరవ చూపాలి. ప్రజలకు నిరంతరం సేవ చేసే తమకు ఇలాంటి విధులు వేయకుండా చూడాలి.

# కాసుల కక్కుర్తితో మెడిసిన్ అమ్మకాలు

మొదటి పేజీ తరువాయి...



A TO Z PHARMACY

NOTE:HAVE A SPEEDY RECOVERY

Net Payable: 124.00

For A TO Z PHARMACY




మెడికల్ స్టోర్స్‌లను తనిఖీలు చేయకుండా సిరిసిల్ల పట్టణానికి చెందిన పేరు మోసిన వ్యక్తి "మామూలు" వసూలు చేస్తున్నట్లు తెలిసింది. సిరిసిల్ల పట్టణం రాజీవ్ నగర్‌కు చెందిన వేముల శ్రీనివాస్ అనే వ్యక్తికి మూడు సంవత్సరాల పాపకు కడుపునొప్పి వచ్చింది. దాంతో స్థానికంగా ఉండే డాక్టర్ వద్ద చూపించాడు. పాపకు కడుపునొప్పి వస్తుందని చెప్పడంతో డాక్టర్ టానిక్ రాసి ఇచ్చాడు. వేముల శ్రీనివాస్ స్థానిక బస్టాండ్ వెంకంపేట రోడ్డులో గల ఏ టు జెడ్ మెడికల్ షాపులో శుక్రవారం రోజు ఉదయం టానిక్ తీసుకుని వెళ్లాడు. ఇంటికి వెళ్లి పాపకు టానిక్ పోస్తామని ఓపెన్ చేయడానికి రాకపోవడంతో టానిక్ బాటిల్ తిప్పిచూడగా దానిపైన గడువుతేది ముగిసింది ఉందని తెలిపాడు. షాపు వద్దకు వచ్చి అతనిని అడగగా నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చాడని ఇలాంటివి తేదీ అయిపోయిన మందుల వల్ల మా పాపకు పోస్తే ఆరోగ్యం ఎలా ఉండేదో అని ఆందోళన చెందాడు. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారులు మెడికల్ మాఫియాను కట్టడి చేయకపోతే పేద ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతాయని అన్నాడు. మెడికల్ మాఫియాను కట్టడి చేయాల్సిన అధికారులకు "మామూళ్ళ" మత్తులో ఉంటున్నారని అన్నాడు. ఇప్పటికైనా ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత ఆరోగ్యశాఖ అధికారులకు ఉందని ఆవేదన వ్యక్తం చేశాడు.

# శ్రీ చైతన్య విద్యా సంస్థల దాష్టికం

మొదటి పేజీ తరువాయి...

ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు చందన్ కిరాణ్మయి స్కూల్ వద్దకు వెళ్లి నిలదీయడంతో వాగ్వివాదం చోటుచేసుకుంది. శ్రీ చైతన్య స్కూల్ టీచర్ల్ మూకుమ్మడిగా విద్యార్థి తల్లిపై దాడి చేయడంతో ఆమె అపస్మారక స్థితిలో చేరుకోవడంతో ఆమెని ఆస్పత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో విద్యార్థి సంఘాలు శ్రీ చైతన్య స్కూల్ వద్దకు వెళ్లి ఆందోళన చేపట్టడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై వివరణ కోరేందుకు శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యాన్ని సంప్రదించేందుకు ప్రయత్నం చేయగా ఎవరు స్పందిచకపోవడం గమనార్హం.

**దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి:** చందన్, కిరాణ్మయి (తల్లిదండ్రులు) మా కుమారుడు జయంత్ దాడిచేసిన శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం, టీచర్లపై ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి. అదే విధంగా తల్లి కిరాణ్మయిపై దాడి చేసిన సిబ్బందిని చట్టపరంగా శిక్షించాలి.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జడ్పీహెచ్ఎస్ సూరిపల్లి విద్యార్థులు

నెక్కొండ, నవంబర్ 25, ప్రభాతవార్త

జెఎన్ఎస్ హన్మకొండలో నవంబర్ 20వ తేదిన జరగిన వరంగల్ జిల్లా స్థాయి అండర్ 10, 12, 14, 16 సంవత్సరాల బాలబాలికల అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో జడ్పిహెచ్ఎస్ సూరిపల్లి విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సూరిపల్లి పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ ఉండ్రాతి సుజన్‌తేజ తెలిపారు. 16 సంవత్సరాల విభాగంలో 10వ తరగతి చదువుతున్న బానోతు సీత 100మీటర్లు, 200 మీటర్ల, 400 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించిన అదేవిధంగా షాట్‌పుట్‌లో 2000 మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానం సాధించింది. 12 సంవత్సరాల విభాగంలో ఏడవ తరగతి చదువుతున్న మూడు జానకి 600 మీటర్ల, 400 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించింది. ఏడవ తరగతి చదువుతున్న శీలం త్రినేష్ 600 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించిడు. ఆరవ తరగతి చదువుతున్న రావుల రామ్‌చరణ్ 400 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ బహుమతి సాధించారు.

# రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మంథని గడ్డపై గులాబి జెండా ఎగురాలి

**- ప్రత్యేక కార్యచరణతో విజయం తథ్యం**
**- టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్**

*మంథని - ప్రభాతవార్త*



రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మంథని గడ్డపైన గులాబి జెండా ఎగురవేయటానికి టిఆర్ఎస్ కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారని అదేవిధంగా ప్రభుత్వ పథకాలతో పాటు ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళ్లి విజయం సాధించాలని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రామగుండం ఎమ్మెల్యే కొరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం మంథని నియోజకవర్గం టిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం స్థానిక మహాలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గం ఇంచార్జ్ జడ్పీ చైర్మన్ పుట్ట మధు అధ్యక్షతన ఏర్పాటు చేయగా ఆయన ముఖ్యఅథితిగా పాల్గొన్నారు. ఈ సందర్బ ంగా ఆయన మాటా ్లడుతూ రాష్ట్రంలో ఎన్నికలు ఎపు ్పడు వస్తాయో తెలియని పరిస్థితి ఉందని ఈ క్రమంలో ప్రతి కార్యకర్త గత ఎన్నికల్లో పార్టీ ఓటమి గురించి ఆత్మవిమర్శ చేసుకుని దానికి అనుగుణంగా కార్యకర ్తలు ప్రణాళికా బద ్ధంగా ముందుకు సాగాలన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత అధికారంలోకి వచ్చి టిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయే పనులు చేశాడని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలు అందని ఇల్లు లేదన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ బలమైన శక్తిగా ఎదిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో మంథనిలో విజయం కోసం కార్యకర్తలు అంకితభావంతో కృషిచేయాలన్నారు. కుట్రలకు కుతంత్రాలకు కాంగ్రెస్ పార్టీ పెట్టింది పేరన్నారు. రాబోయే ఎని ్నకల్లో పదవుల కోసం కాంగ్రెస్ పార్టీ కుట్రలు, కుతంత్రాలు చేస్తుందని టిఆర్ఎస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా జడ్పీచైర్మన్ జక్కు శ్రీహర్షిణి, మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, మంథని జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్, పార్టీఅధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్‌తో పాటు మంథని నియోజక వర్గంలోని టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిదులు, వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## బహుజన సమాజ్ పార్టీలో చేరిన పల్లం సత్తయ్య

*కోనరావుపేట,ప్రభాతవార్త*



కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ పల్లం సత్తయ్య బహుజన సమాజ్ పార్టీలో చేరారు. శుక్రవారం బీఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సమక్షంలో పల్లం సత్తయ్య పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రవీణ్‌కుమార్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పల్లం సత్తయ్య మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం ఆహార్నిషల్ సైనికుల్లా పని చేస్తానని అన్నారు. అదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ పక్షాన పోరాటం సాగిస్తాని అన్నారు.ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న ప్రభుత్వం నిరంతర పోరాటం సాగిస్తానని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికోసం పని చేసే పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మండలంలో జరిగే అన్ని ఎన్నికల్లో పార్టీ జెండాను ఎగురావేస్తామన్నారు. ఆయన వెంట రాష్ట్ర కార్యదర్శి అంకని బాను, జిల్లా అధ్యక్షుడు చాకలి రమేస్,ఉపాధ్యక్షుడు గుగులోతు చంద్రునాయక్, అసెంబ్లీ అధ్యక్షుడు నంద్యానాయక్, ప్రధాన కార్యదర్శి దొబ్బల నరేష్, మండల అధ్యక్షనఉడు కమ్మరి దేవదాస్‌లు ఉన్నారు.

## బిఎంఎస్ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని-ప్రసాద్

*రామగిరి, నవంబర్25, ప్రభాతవార్త*



నేడు బిఎంఎస్ ఆధ్వర్యంలో జరిగే శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా ఉపాధ్యక్షులు ఆరుకాల ప్రసాద్ శుక్రవారం ప్రకటనలో కోరారు. వివరాల్లోకి వెళ్ళితే సింగరేణి సంస్థ ఆర్జీ2 ఏరియాలోని యైటింక్లైన్‌లో కాలనీ సిఈఆర్ క్లబ్ ముందు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నేడు జరిగే బిఎంఎస్ సింగరేణి కోల్‌మైన్ కార్మిక సంఘ్ (ఎబిఎంఎస్-బిఎంఎస్) అధ్యక్షులు యాదగిరి సత్తయయ్య ఆధ్వర్యంలో జరిగే శిక్షణ తరగతులకు ఆర్జీ3 ఏరియా నుంచి సంఘం నాయకులు, కార్మికులు అధిక సంఖ్యాలో హాజరై తరగతులను విజయవంతం చేయాలని కోరారు. ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా కేంద్ర బొగ్గు గనుల సెక్టార్ ఇంచార్జ్ (జెబిసిసిఐ మెంబర్) కొత్తకాపు లక్ష్మారెడ్డి, అఖిల భారత ఖాదన్ మజ్దూర్ సంఘ్ జాతీయ కార్యవర్గ సభ్యులు పులి రాజిరెడ్డి, బిఎంఎస్ రాష్ట్ర ఇంచార్జ్ మంద రమాకాంత్, తదితరులు హాజరైతారని ప్రసాద్ తెలిపారు.

## దొంగతనం కేసును ఛేధించిన మంథని పోలీసులు

**- ఇద్దరు దొంగల అరెస్టు రూ.5లక్షల స్వాధీనం**
**- సిఐ సతీష్**

*మంథని - ప్రభాతవార్త*



మంథని పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో రాచర్ల సత్యనారయణకు చెందిన దుకాణంలో ఈనెల 11న రాత్రి దుకాణం షెట్టర్ తాళాలు పగులగొట్టి రూ.5లక్షల నగదును ఎతి ్తకెళ్లిన సంఘటనలో మంథని పోలీసులు చాకచక ్యంగా వ్యవహరించి శుక్రవారం మంథని పట్టణంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద పట్టుకొగా వారిని అరెస్టు చేసి నగదును స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరు పర్చినట్లు మంథని సిఐ సతీష్ తెలిపారు. శుక్రవారం మంథని సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాచర్ల సత్యనారాయణ తన దుకాణంలో వ్యాపారంలో వచ్చిన డబ్బులు రూ.5లక్షలు దుకాణంలోని టేబుల్ డ్రాలో పెట్టి దుకాణం బంద్ చేసి ఇంటివెళ్లాడని తిరిగి తెల్లవారి వచ్చి చూస్తే షట్టర్ తాళాలు పగుల గొట్టి టేబుల్ డ్రాలో ఉన్న రూ.5లక్షలు దొంగలు ఎత్తుకెళ్లారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంథని పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు కాగా పోలీసులు చాకచక్యంగా వ్యవహారించి సమీపంలోని సిసి కెమెరాలను పరిశీలించి నిందితులను గుర్తించినట్లు ఆయన తెలిపారు. మంథని పట్టణంలోని ముత్యాలమ్మవాడ కు చెందిన జంజులపల్లి విజయ్‌కమార్, పెద్దపల్లికి చెందిన కొవ్వూ ్వరి వేణుప్రసాద్‌లుగా గురి ్తంచి వారికోసం గాలింపు చేపట్టగా శుక్రవారం పట్టుబడ్డారని ఆయన తెలిపారు. వీరి వద్ద నుండి రూ. 5లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. కాగా నిందితుడు విజయ్‌కుమార్ ఫిర్యాదు దారుడు రాచర్ల సత్యనారాయణ వద్ద డ్రైవర్‌గా పనిచేస్తాడని ఆయన తెలిపారు. కాగా దొంగతనం కేసును చాకచక ్యంగా వ్యవహరించి దొంగలను పట్టుకుని నగదును సా ్వధీనం చేసుకున్న ఎస్సై వెంకటేశ్వర్, కానిస్టేబుళ్లు సురేందర్, కిరణ్, సదానందంలను సిఐ సతీష్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్, ఎస్సై రాణితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య

*మంథని రూరల్ - ప్రభాతవార్త*



మంథని మండలం ధర్మారం గ్రామానికి చెందిన గుంటుకు సుజాత (40)అనే వివాహిత శుక్రవారం సాయంత్రం ఉరివేసుకుని ఆత్మహత్య చేసు కుంది. ఇంటో ్ల ఎవరూలేని సమయంలో సుజాత ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది కాగా ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నేరాలు-దారుణాలు

## ఏఎల్‌పిలో ప్రమాదం ఇంజనీరు కాలుకి గాయం

*రామగిరి, నవంబర్25, ప్రభాతవార్త*



మండలంలోని అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో (ఏఎల్‌పి) లాంగ్‌వాల్ ఫేస్ ప్రదేశంలో శుక్రవారం ఉదయం ప్రమాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో అక్కడ పని చేస్తున్న ప్రయివేట్ కంపెనీకి చెందిన సైట్ ఇంజనీరు హెర్క్యులస్ కుడి కాలుకి తీవ్రగాయాలైనట్లు తెలిసింది. అయితే చైన్‌కి సంబంధించిన పనులు (ఏఎఫ్‌సి క్లైయిన్‌పై) జరుగుతున్న క్రమంలో చైన్ కాలికి తగలడంతో గాయంమైనట్లు కార్మికుల్లోంచి తెలిసింది. కాగా దీనిపై ప్రాజేక్టు అధికారి నాగేశ్వర్ రావు వివరణ అడుగగా జెన్కో ప్రయివేట్ కంపెపీకి చెందిన సైట్ ఇంజనీరు హెర్క్యులస్ కాలుకి చైన్ తగిలి చిన్న గాయం కావడంతో ఆసుపత్రికి తరలించడం జరిగిందని అతనికి ఎలాంటి ప్రమాదం లేదని ఆయన తెలిపారు.

## అసత్య ప్రచారం చేస్తున్న ప్రైవేటు ఛానళ్ళపై చర్యలు తీసుకోవాలి

**- పోలీసులకు ఫిర్యాదు చేసిన మున్సిపల్ కమీషనర్**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



అసత్య ప్రచారం చేస్తున్న ప్రైవేటు ఛానళ్ళపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 75 సంవత్సరాల స్వాతంత్ర్య వజ్రోత్సవాల కార్యక్రమాల్ని నిర్వహిస్తున్న సందర్భంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ పాలకమండలి ఆధ్వర్యంలో ప్రభుత్వం యొక్క ఆదేశాల ప్రకారంగా ముగ్గుల పోటీతో పాటు నృత్య ప్రదన్శన కార్యక్రమం చేపట్టిన సందర్భంలో పట్టణానికి చెందిన మహిళలు, విద్యార్థులు స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం అయిపోయిన తర్వాత కార్యక్రమం విజయోత్సవంలో భాగంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపాలిటీ సిబ్బంది ముగింపు కార్యక్రమంలో భాగంగా చిన్న డాన్స్ ప్రోగ్రాం చేసుకున్నారు. ఈ మధ్యలో కొందరు వివిధ సందర్భాల్లో నన్ను బెదిరించి, నా నుండి డబ్బులు డిమాండ్ చేయడం జరిగిందని, దానిని నేను వ్యతిరేకించడం మూలంగా ఎప్పుడు అయిపోయిన క్రమాన్ని కించపరిచే విధంగా చూపి మా మనోభావాలు దెబ్బతినే విధంగా తాగి నృత్యాలు చేస్తున్నారని ఆరోపణలు చేస్తూ వివిధ వాట్సప్ గ్రూపలలో ప్రైవేటు ఛానల్ లో ప్రచారం చేయడం జరుగుతుంది. ఈ విధంగా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ చేయడం జరిగింది. దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి వారు ఎవరున్నా కూడా కఠిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని అబాది జమ్మికుంట రోడ్డు (రుద్రభూమి)హిందూ స్మశాన వాటిక పరిసర ప్రాంతాన్ని, అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్ధార్ రాజేశ్వరి, కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్, గాజుల భాస్కర్, మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్, పొనగంటి మల్లయ్య, భోగం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

# ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలి

**- ప్రైవేట్ వ్యక్తుల చేతిలో ధరణి పోర్టల్**

**- నిషేదిత జాబితాలో ఉన్న భూములతో రైతుల ఇబ్బందులు**

**- మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి**

సైదాపూర్, ప్రభాతవార్త :

ధరణి పోర్టల్‌తో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి డిమాండ్ చేశారు. సైదాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటి తహాశీల్దార్‌కు రైతు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అదే విధంగా ధరణి పోర్టల్ భాదితులు, రుణమాఫీ జరగని రైతు భాదితులు, రైతుబంధు, పోడు భూముల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ పోరుబాట కార్యక్రమం



నిర్వహిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా అన్ని మండలాల్లోని తహాశీల్దార్ కార్యాయాల వద్ద నిరసనలు చేపట్టిన అనంతరం రైతు సమస్యలపై తహాశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించడం జరిగిందని తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా అద్భుతాలు జరుగుతాయని రైతుల సమస్యలు సత్వరమే పరిష్కరిస్తామని చెప్పి ధరణి పోర్టల్ ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్ర రైతులను ఆగం చేసిందన్నారు. రాష్ట్రంలోని భూ రికార్డుల నిర్వాహణ భాద్య తలను ఒక ప్రైవేట్ కంపెనీకి అప్పగించా రన్నారు. గ్రామ సభలు ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయిలో భూ సమస్యలు పరిష్కరించాలన్నారు. అటవీ చట్ట ప్రకారం పోడు భూములపై రైతులకు హక్కులు కల్పించాలన్నారు. రాష్ట్రంలోని ప్రతి రైతుకు వెంటనే రుణమాఫి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు కేడం లింగమూర్తి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్య, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఉపకోయిల రాఘవులు, జిల్లా అధికార ప్రతినిధి మేకల రవీందర్, హుస్నాబాద్ మండల అధ్యక్షులు బంక చందు, మాజీ మండల ఉపాధ్యక్షులు కొత్తమల్లారెడ్డి, దుద్దెనపల్లి ఎంపిటిసి చాడ చైతన్య - కొండాల్‌రెడ్డి, ఎలాబోతారం ఎంపిటిసి చాంద్‌పాషా, అమ్మన గుర్తి లంకదాసరి అరుణ -మల్లయ్య, మాజీ సారాబుడ్ల రాజిరెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్లు అనగోని శ్రీనివాస్, ఎర్రల శ్రీనివాస్, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ వ్యాపారస్తులతో, మిల్లర్లతో అధికారులు నాయకులు కుమ్మక్కు?

**- లేకుంటే వరి ధాన్యం కొనుగోళ్ళలో జాప్యం ఎందుకు?**

**- చోద్యం చూస్తున్న అధికారులు**

**- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగపాణి**

ఇల్లందకుంట, ప్రభాతవార్త:

వరి ధాన్యం కొనుగోళ్ళలో ప్రైవేట్ వ్యాపారస్తులతో, మిల్లర్లతో అధికారులు నాయకులు కుమ్మక్కైనట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగపాణి అనుమానంతో ఆరోపనలు చేశారు. ఈ సందర్భంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వం రైతులను వరి ధాన్యం కొనుగోలు పేరుతో 1 క్వింటాకి తాలు తరుగు పేరుతో 10 కిలోల చొప్పున ధాన్యం తీస్తూ ధాన్యం సొమ్మును రైతుల ఖాతాలో జమ చేయుటలో జాప్యం ప్రదర్శిస్తూ రైతులను ఆర్థికంగా మానసిక వేదనకు గురిచేస్తున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు పెట్టే ఇబ్బందులు భరించలేక రైతులు ప్రైవేట్ వ్యాపారస్తులకు కింటాకు రూ.1500-1650 చొప్పున అమ్ముకుంటున్నారని కంచె చేను మేస్తుంది అన్న చందంగా ఈ ప్రభుత్వ పరిపాలన కొనసా



గుతుందని హెద్దేవా చేశారు. ఈ రకంగా చూస్తే రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వానికి అమ్మినా, ప్రైవేట్ వ్యాపారస్తులకు, మిల్లర్లకు అమ్మినా సుమారు రూ.400-600 వరకు నష్ట పోతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి రెక్కలు ముక్కలు చేసుకొని పండించిన పంటను ఇలా ప్రైవేట్ వ్యాపారస్తులకు, మిల్లర్లకు కట్టబెడుతుంటే బాధ్యతగా వ్యవహరించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూస్తున్నారన్నారు. జిల్లాకు పౌరసరఫరాల శాఖా మంత్రితో పాటు వివిధ పదవులలో నాయకులు ఉండి కూడా స్పందించక పోవడంతో ప్రైవేట్ వ్యాపారస్తులతో, మిల్లర్లతో అధికారులు నాయకులు కుమ్మక్క య్యారనే అనుమానాలకు దారివీస్తుందన్నారు. కావున ఇప్పటికైనా వీరు ఇప్పటికైనా వీరు స్పందించి వరి ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయకపోతే రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ది శివకుమార్, భోగం సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహార లోపలపై అవగాహన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని గుమ్లాపూర్ గ్రామ పంచాయతీలో ఎఎల్ఎంఎస్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 3 నుండి 6 సంవత్సరాల పిల్లలకు,పోషకాహార లోపలపై వివరించారు.గర్భణిలకు తాగు జాగ్రత్తలు పాటించాలన్నారు.బాలింతలకు మురుపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదగిరి అమ్మాయి, ఉపసర్పంచ్ జంగిలి గంగానర్సయ్య,కార్యదర్శి పుద్విరాజ్,అంగన్‌వాడి టీచర్లు విజయలత,జల, గర్భిణిలు,బాలింతలు పాల్గొన్నారు.

## పోస్టు అఫీస్ పథకాలపై అవగహణ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామంలో అయిలాపూర్ పోస్టల్ వారి



ఆధ్వర్యంలో పోస్టు అఫీస్ పథకాలపై అవగహణ కల్పించారు.ఈ సందర్భంగా సుఖన్య సమృద్ధి యోజన,ఇన్సూరెన్స్,ఫీక్స్ డిపాజిట్లపై,పోస్టు అఫీస్ పథకాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగిళ్ళ తుక్కారం పోస్టు మాస్టర్ లోకిన్ గంగాధర్, కార్యదర్శి అసరి ఆనూష, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అన్ని రంగాలోల ముందుండాలి

**ఎంపీపీ టి.స్రవంతి**

ఎలిగేడు,ప్రభావార్త :



మహిళలు పురుషలతో సమానంగా అన్ని రంగాలు ముందుకు నడవాలని ఎలిగేడు ఎంపీపీ తానిపర్తి స్రవంతి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుకలు అన్నారు. శుక్రవారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అభ్యుదయ మండల సమైక్య ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహిళల వివక్షతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లలపై వివక్ష చూపించడం వల్ల నేరాలు తీవ్రంగా జరుగతున్నాయి అన్నారు. తల్లిదండ్రులు ఆడపిల్లలు జన్మించినప్పటి నుండి వారికి ఒక గీత గీసి ఇది దాటావద్దని చెప్పడం అబ్బాయిలకు స్వేచ్ఛ ఇవ్వడం అంటే వివక్ష అనేది ఇంటి నుండే మొదలవుతుందా అన్నారు. పురుషులు దీన్ని ఆసరిగా చేసుకొని మహిళలపై వివక్ష లైంగిక దాడులు,హింసాత్మక దాడులు చేస్తున్నారని ఇది సమాజానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పాటు అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళలు నిర్భయంగా స్వేచ్ఛగా జీవిస్తారని మహిళలు ఎవరికి భయపడకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బూర్ల సింధుజ,ఎపీఎం సుధాకర్,జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ,లీగల్ అడ్వైజర్ సంధ్యారాణి,సఖి కేంద్రం ఇంచార్జి స్వప్న,అభ్యుదయ మండల సమాఖ్య అధ్యక్షులు రేణ కార్యదర్శి సృజన,సీసీలు ఆనంద్,సిఏలు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మత విద్వేషాలు రెచ్చగ్గొటడమే బిజేపి ద్యేయం

ప్రభాతవార్త,గంగాధర...



ఎలాంటి అవగాహన లేకుండా మతవిద్వేషాలను రెచ్చగొట్టటడమే పనిగా పెట్టుకొని బిజేపి నాయకులు ప్రవర్తిస్తున్నారని టిఆర్ఎస్ పార్టి నాయకులు విమర్శించారు. గంగాధర మండల కేంద్రంలో శుక్రవారం మట్లాడుతూ నారాయణపూర్ రిజర్వాయర్‌కు ముంపుకు గురి అవుతుతన్నందున నివేదిక పంపాలని ముఖ్యమంత్రి ఆనాడు టిఆర్ఎస్ ఎమ్మెల్యగా ఉన్న శోభకు తెలిపిన అవగాహన లోపంతో నివేధిక అందించలేకపోయిందని అన్నారు. నేడు ప్రతి పక్ష బిజేపిలో చేరి ముంపు గ్రామాలపై అనవసరపు మాటలు మాట్లాడడం బిజేపి నాయకులకే చెల్లుతుందని అన్నారు. రైతుబంధు,ఉచిత విధ్యుత్ వంటి పథకాలు ప్రవేశపెట్టి ప్రజలును ఆదుకుంటున్న ఘనత టిఆర్ఎస్‌దేనని అన్నారు.తప్పుడు ఆరోపణలు చేస్తే రాబోవు ఎనప్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబెతారని అన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటిచైర్మన్ లోకిని ఎల్లయ్య,టిఆర్ఎస్‌పార్టి మండలాధ్యక్షులు నవీన్‌రావు, వైస్ఎంపిపి కంకణాల రాజగోపాల్‌రెడ్డి,నాయకులు ముధుసూధన్, ద్వావ మధుసూధన్,వేముల అంజీ,లక్ష్మిరాజం,వేముల దామోధర్,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ అప్లికేషన్లపై శ్వేత పత్రం విడుదల చేయాలి

కరీంనగర్ భగత్‌నగర్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నుంచి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తుల వివరాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని బిజేపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలో ఎవరూ కిరాయి ఇళ్లలో ఉండకూడదంటూ ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి కేసీఆర్,డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంపై మాత్రం దృష్టి పెట్టలేదని మండిపడ్డారు. కల్లబొల్లి మాటలు చెబుతూ కాలయాపన చేస్తూ ఏ ఎలక్షన్లు వచ్చినా ప్రజల్ని మభ్య పెడుతున్నారని విమర్శించారు. జనరల్ ఎలక్షన్లు రానున్న నేపథ్యంలో ప్రజలు తిరుగుబాటు చేస్తారని గమనించిన కేసీఆర్ తూతూ మంత్రంగా మంత్రులు, అధికారులు హడావుడి చేస్తున్నారని విమర్శించారు. రివ్యూ మీటింగు పెట్టడం, ప్రజల్ని మరోసారి మోసం చేయడమే అని అన్నారు. ప్రతీ జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం ఎన్ని దరఖస్తులు వచ్చాయో తక్షణమే శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రానున్న రోజుల్లో టీఆర్ఎస్ ప్రభుత్వానికి వత్తాసు పలకుతున్న అధికారులు ప్రజల ముందు దోషులుగా నిలవడం తప్పదన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులకు న్యాయం చేయకపోతే బీజేపీ పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రవీణ్ రావు సృష్టంచేశారు.

జగిత్యాల వార్త

# సమావేశాలతో ఉపాధ్యాయుల బోధన నైపుణ్యాలు మెరుగు

## మండల విద్యాధికారి బత్తుల భూమయ్య

వెల్గటూర్,ప్రభాతవార్త :

పాఠశాల సముదాయ సమావేశాలు నిర్వహణ వల్ల ఉపాధ్యాయుల బోధన నైపుణ్యాలు మెరుగుపడతాయని తద్వారా విద్యార్థులు ఆశించిన అభ్యసన సామర్థ్యాలు పెంపొందుతాయని మండల విద్యాధికారి బత్తుల భూమయ్య పేర్కొన్నారు. గురువారం ఎండపల్లిలో రెండవ రోజు జరిగిన మండల స్థాయి పాఠశాల సముదాయ సమావేశానికి ఆయన హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలు పెంపొందించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమం విజయవంతంగా అమలవుతుందని,



ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని కొనియాడారు. తొలిమెట్టు కార్యక్రమంపై ఎప్పటి కప్పుడు పటిష్ట పర్యవేక్షణ ఉన్నందున ఉపాధ్యా యులు బాధ్యతాయుతంగా బోధన చేపట్టాలని సూచించారు. పార్టీ ప్రణాళికలు, బోధన అభ్యసన సామాగ్రి ప్రదర్శన, మూల్యాంకనను నిర్వహణ, ఫలితాల నమోదు వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని తొలిమెట్టు మండల నోడల్ అధికారి లచ్చయ్య సూ చించారు. ఈ సమావేశంలో తొలిమెట్టు కార్యక్రమం ప్రగతిని సమీ క్షించారు. వివిధ పాఠశాలలు తొలిమెట్టు నిర్వహణలో చేస్తున్న ఉత్తమ ప్రయోగాలను గురించి చర్చిం చారు. మాదిరి పాఠ్యాంగాన్ని పలువురు ఉపా ధ్యాయులు బోధించారు. కార్య క్రమంలో తొలిమెట్టు మండల నోడల్ అధికారి ఏం. లచ్చయ్య, ఎండపల్లి, చెగ్యామ్ పాఠశాల సముదాయ ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస్, ప్రభాకర్, తొలిమెట్టు రిసోర్స్ పర్సన్లు శ్రీదేవి, కుమార స్వామి, రవీంధర్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు వైద్య వెంకటేష్, రజని, రాజారాణి, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దేవాలయ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో వివిధ హోదాల్లో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని టెంపుల్స్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వంను కోరినట్లు తెలంగాణ పెన్షనర్స్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా టిఎన్జీవో భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. గురువారం భద్రాచలంలోని తానీషా కళ్యాణమండపంలో తెలంగాణ పెన్షనర్స్ జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు, టెంపుల్స్ పెన్షనర్స్ అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో 33 జిల్లాలోని దేవాలయాల్లో పనిచేసి రిటైర్ అయిన పెన్షనర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దేవాలయాల పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తీర్మానాలు చేసి ప్రభుత్వంను తీర్చాలని కోరారని ఆ సమావేశంలో పాల్గొన్న జగిత్యాల పెన్షనర్స్ అధ్యక్షుడు హరిఅశోక్‌కుమార్ వివరించారు. ఈ సమావేశంలో భద్రాచలం ఆలయ అధ్యక్షుడు శంకరయ్య, యాదాద్రి ఆలయ అధ్యక్షుడు యాదగిరి, వేములవాడ అధ్యక్షుడు శంకరయ్య, వివిధ దేవాలయాల పదవీ విరమణ పొందిన పెన్షనర్లు పాల్గొన్నారు.

## జగిత్యాలలో ఘనంగా గాయత్రి యజ్ఞం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం గాయత్రి యజ్ఞం నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ప్రముఖ ఆధ్యాత్మిక యోగ గురూజీ వంగల భాస్కరాచారి ఆధ్వర్యంలో స్థానిక ఎల్‌జి గార్డెన్లో అంగరంగ వైభవంగా శ్రీగాయత్రి జపయజ్ఞం నిర్వహించి, యజ్ఞం విశిష్టతను తెలిపారు. విశ్వకర్మ సత్సంగం జరిగింది. ఈసత్సంగంలో యోగ, ధ్యానంతో పాటు శ్వాస క్రియలు, సత్సంగం, భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో యోగ గురూజీ వంగల భాస్కరాచారితో పాటు సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం, కొక్కుల రమేష్, భక్తులు, భజనమండలి సభ్యులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామార్శించిన ఎమ్మెల్యే

మంథని - ప్రభాతవార్త



మంథని మున్సిపల్ పరిధిలో ఇటీవల ఆనారోగ్యంతో మృతిచెందిన పలువురు కుటుంబ సభ్యులను ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు గురువారం రాత్రి పరామార్శించారు. పట్టణంలోని దొంతుల శివశంకర్, కొల్లారపు హరీష్ ఇటీవల ఆనారోగ్యంతో మృతిచెందటంతో వారి కుటుంబ సభ్యులన్ని ఓదార్చారు. మృతిచెందిన వారి ఆత్మశాంతించాలని ఆయన అన్నారు. ఆయన వెంట డిసిసి అదికార ప్రతినిధి ఇనుముల సతీష్, సింగిల్‌విండో డైరెక్టర్ రావికంటి సతీష్, ముత్తారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ రామూర్తి తదితరులు ఉన్నారు.

## జడ్పిచైర్‌పర్సన్ దావ వసంతకు ప్రమాణ స్వీకారానికి ఆహ్వానం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా నియామకమైన కాంపెల్లి హన్మండ్లు శుక్రవారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ప్రమాణ స్వీకారానికి ఆహ్మానించినారు. వీరి వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి, దట్నూర్ సర్పంచ్ నగేష్ తదితరులు ఉన్నారు.

## పేదరిక నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

### - జడ్పీ చైర్మన్ పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త



మంథని మున్సిపల్ పరిధిలోని ప్రజలకు స్వయం ఉపాధిపైన అవగాహన కల్పించి వారి ఆర్థికంగా ఎదగటానికి మెప్మా ఆధ్వర్యంలో తగిన చర్యలు తీసుకోవాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. శుక్రవారం మంథని మున్సిపల్ కార్యాలయంలో మిషన్ మెప్మా కార్యక్రమలో ఆయన మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని ముని ్సపల్ పరిధిలోని ప్రజలు పేదరికం నుండి దూరం కావటానికి మెప్మా ఆధ్వర్యంలో పలు రకాల శిక్షణలకు ఆర్థికంగా బలోపేతం చేయటానికి సహాకారం అందించాలన్నారు. పేదరికం నిర్మూలనకు మిషన్ మెప్మా ప్రణాళిక బద్దంగా మరింత ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, కమీషనర్ శారద, మెప్మా డిఎంసి రజనితో పాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

మంథని రూరల్ - ప్రభాతవార్త

వివిధ ఆనారోగ్యం రీత్యా ఆసుపత్రిలో చికిత్సపొంది ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయం ద్వార ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకున్న వారికి మంజూరైన చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు లబ్దిదారులకు అందించారు. క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి ప్రసాద్, నాయకులు నూకల బానయ్య, ముస్కుల సురేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయ నిర్మాణానికి విరాళం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలో సాయిరూప బెంగుళూర్ బెకరి నిర్వహకులు రేఖ, నవీన్‌కుమార్ దంపతులు జ్ఞాన సరస్వతి ఆలయ నిర్మాణానికివిరాళాన్ని అందించి భక్తిని చాటుకున్నారు. ఈ మేరకు పదివేల ఒక వంద పదహారు రూపాయలను ఆలయ నిర్వహకులకు అందజేశారు. ఈసందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని డిసెంబర్ 6 నుండి 9 వరకు ఆలయ ప్రతిష్ట మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని దాతలు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆలయ నిర్వహకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, సంబోజి శేఖర్, కుర్మచలం రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

## టాస్కుఫోర్సు కమిటీల పేరుతో ఉపాధ్యాయులను వేధించవద్దు

### - పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు కర్రు సురేశ్

మంథని రూరల్ - ప్రభాతవార్త



టాస్కుఫోర్సు కమిటీలపేరుతో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను వేధించే విధంగా అధికారులు పర్యవేక్షణ చేస్తున్న విధానం సరిగా లేదని పిఆర్‌టియు జిల్లా అధ్ యక్షుడు కర్రు సురేశ్ అన్నారు. శు క్రవారం ఆయన ఉపాధ్యాయ సమావేశంలో మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం పేరుతో ఉపాధ్యాయులపైన పర్యక్షణ చేయటం సరికాదన్నారు. టాస్కుఫోర్ కమిటీ తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా రోజుకో నూతన కార్యక్రమంలో కొత్తగా పుట్టుకొస్తున్న పర్యవేక్షణ కమిటీలతో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులపై తీవ్రమైన ఒత్తిడి నెలకొంటుందన్నారు. లెసన్‌ప్లాన్, భోదనపరికరాలు తయారు చేయటంతో పాటు అధికారులు తరగతి గదుల పరిశీలన పేరుతో పాఠశాలలను సందర్శించటంతో ఉపాధా ్యయులకు ఇబ్బందికర పరిస్తితులు నెలకొంటున్నాయని ఆయన అన్నారు. ఈ తనిఖీల్లో భాగంగా రాష్ట్రకమిటీ, జిల్లా కమిటీ అంటూ వస్తూ ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేయటం భావ్యంకాదన్నారు. తొలిమెట్టు కార్యక్రమంల భాగంగా భాగున్న పాఠశాలలకు ఉపాధ్యాయులు లేకపోవటంతో పాటు చాల పాఠశాలలో ఏకోపాద్యాయునితో ఉండటంతో ఆశించిన ఫలితాలు సాధించటంలో చాలా ఇబ్బందులు ఉన్నాయన్నారు. అదేవిధంగా వెంటనే ఉపాధ్యాయుల బదీలీలు, ప్రమోషన్ల షెడ్యూల్‌ను ప్రభుత్వం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



మెటుపల్లి వార్త

## ఇసుక అక్రమ రవాణాకు బహిరంగ వేలం పాట...!

### -బైండోవర్‌ను భేఖాతర్ చేసిన గ్రామాభివృద్ధి కమిటి
### -సమాచారం అందిన చోద్యం చూసిన రెవెన్యూ, పోలీస్ అధికారులు...?

మల్లాపూర్ - ప్రభాతవార్త :

గ్రామాలలో విడిసిల ఆధిపత్యం చలామణి అవుతుందని ఈ మధ్యకాలంలో ఆధికారులు మల్లాపూర్ మండలంలోని అన్ని గ్రామాల విడిసి సభ్యులని బైండోవర్ చేసిన విషయం తెలిసిందే. కానీ ఆ బైండోవర్‌లని బేఖతార్ చేస్తూ ఏకంగా ఏడు లక్షల రూపాయలకి ఇసుక టెండర్‌ని ఓ గ్రామంలో బహిరంగంగానే వేలంపాట వేసినట్లు వినిపిస్తుంది. గ్రామాభివృద్ధి పేరుతో అక్రమ ఇసుక రవాణా చేసేందుకు గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు టెండర్లు వేసి ఆ గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి పగ్గాలు అప్పజెప్పినట్లు తెలుస్తోంది. ఓ పక్క ఆధికారుల టెండర్లు నిర్వహిస్తే ఆరు నెలల జైలు శిక్ష లేదా ఒక లక్ష రూపాయల జరిమానా అని తెలిపినప్పటికి అట్టి బైండోవర్‌ను బేఖాతర్ చేసి బహిరంగంగానే టెండర్లు వేయడంపై





మండలంలో చర్చనీయాంశంగా మారింది. మండలంలోని వెంపల్లి, వెంకట్రావుపేట గ్రామా భివృద్ధ కమిటి ఆధ్వర్యంలో ఈ మధ్యకాలంలో రూ. 9లక్షలకి ఓ వ్యక్తి ఇసుక టెండర్‌ను దక్కించుకోగా తనతో అంత డబ్బు కట్టడం వీలు కాదని టెండర్ నుండి తప్పుకోవడంతో శుక్రవారం రోజు ఏడు లక్షల రూ. లకి అదే గ్రామానికి చెందిన ఓ పక్క రెవెన్యూ మరోపక్క పోలీస్ ఆధికారులు కఠిన చర్యలు తప్పవని చెబుతున్నప్పటికి బహిరంగ వేలం పాట జరగడంతో ఆధికారుల మాటలు తూతూ మంత్రంగానే ఉన్నాయని మామూళ్ళ మత్తులో అధికారులు మునిగి పోతున్నారానే వదంతులు సైతం విని పిస్తున్నాయి. సమాచారం అందించిన వ్యక్తికి బెదిరింపు కాల్స్ రావడం మండలంలో కొసమెరుపుగా మిగిలింది. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందిస్తే తప్ప మండలంలో అక్రమ టెండర్లకు ముగింపు పడేలా లేదని ప్రజలు బహిరంగ ంగానే గుసగుస లాడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి సంబంధితాధికారులు అక్రమ ఇసుక రవాణాకి టెండర్లు జరిపిన విడిసి సభ్యులపై అలాగే ఏడు లక్షల రూపాయలకి టెండర్ దక్కించుకున్న వ్యక్తిపై ఎలాంటి చర్యలు చేపడుతారో వేచి చూడాల్సిందే.

**శాఖపరమైన చర్యలు తీసుకుంటాం : తహసీల్దార్ రవీంధర్**

బైండోవర్‌ను బేఖాతర్ చేస్తూ వెంపల్లి వెంకట్రావుపేట్‌లో అక్రమ ఇసుక రవాణాపై నిర్వహించిన బహిరంగ వేలంపాటపై తహసీల్దార్ రవీంధర్‌ను 'ప్రభాతవార్త' ఫోన్ చేసి వివరణ కోరగా... వెంపల్లి వెంకట్రావుపేట్‌లో బహిరంగ వేలంపాట నిర్వహించినట్లు సమాచారం అందిందని వేలం పాట నిర్వహకులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి

### - మండలతహసీల్దార్ అంబటి రజిత

చొప్పదండి ప్రభాతవార్త:

అర్హత కలిగిన వారు ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఎలక్షన్ కమీషన్ అదేశాలను జారీ చేసిందని మండల తహసీల్దార్ అంబటి రజిత తెలిపారు. ఈ మేరకు ఈ నెల 26,27 తేదిలలో ప్రత్యేక ఓటరు నమోదుగా పరిగణిస్తూ 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశంకల్పించినట్లు తెలిపారు. చొప్పదండి మున్సిపల్ మండలంలోని అన్ని గ్రామాలలో 18 సంవత్సరాలు నిండినవారువిధిగా ఓటరు నమోదు చేసుకోవాలని సూచించారు. బూత్ లెవల్ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఓటరు సంబందితమార్పులు చెర్పులు ఉంటే బూత్ స్థాయి అధికారులను సంప్రదించి మార్పు చేసుకోవాలని సూచించారు. ఈఅవకాశాన్ని 18 సంవత్సరాలు నిండినవారు వినియోగించుకోవాలని కోరారు.

## జ్ఞాన సరస్వతి ఆలయ ప్రతిష్టకు రావాలని బోయినిపల్లికి ఆహ్వానం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న జ్ఞాన సరస్వతిఆలయ ప్రతిష్టకు ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్ రావాలని ట్రస్మా నాయకులు, సరస్వతి ఆలయ నిర్వహకులు ఆహ్వానం అందజేశారు. ఈ మేరకు ట్రస్మా రాష్ట్ర అద్యక్షులు యాదగిరి శేఖర్రావు, పుల్యాల లక్ష్మారెడ్డి, తిప్పర్తిశ్రీనివాస్, కడారి రవికుమార్, మొలుమురి రమేష్‌లు కలిసి ఆలయ ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. డిసెంబర్ 6 నుండి9 వరకు విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు ఉన్నాయని, డిసెంబర్ 9న ప్రతిష్ట మహోత్సవానికి రావాలని కోరారు. ఈసందర్భంగా తప్పకుండావస్తానని వినోద్‌కుమార్ తెలిపారు.

## ఆర్జీ 2 జిఎంను కలిసిన జిఎం సెక్యూరిటీ కార్పొరేట్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనో హర్‌ను ఆయన ఛాంబర్‌లో జిఎం సెక్యూరిటీ కార్పొరేట్ బి.హను మంత రావు మర్యాద పూర్వకంగా శుక్రవారం కలిశారు. ఆర్జీ 2 ఏరియాలో సెక్యూరిటీ సిబ్బంది, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది విషయాలపై చర్చించారు. సిహెచ్‌పిలో బొగ్గు రవాణాకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఏరియా జిఎం ఎ.మనో ర్ అన్నారు. ఈ సందర్భంగా వారు ఆర్జీ 2 ఏరియాలోని సెక్యూరిటీ పాయింట్స్‌ను తనిఖీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ ఉన్నారు.

## పలు షాపుల్లో మున్సిపల్ తనిఖీలు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

మున్సిపల్ కమీషనర్ డైరెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు మెట్‌పల్లి పట్టణంలోని పలు షాపుల్లో , పూలదుకాణాల్లో, అరటి పండ్ల దుకాణాల్లో మున్సిపల్ సిబ్బంది శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన నిషేధిత ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వినియోగించిన వారికి రూ. 3వేల జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజిబ్, రత్నాకర్ నాయక్, మధులు పాల్గొన్నారు.

## పాఠశాల నిర్వహణ గ్రాంట్స్ వెంటనే విడుదల చేయాలి

### -టిఎస్‌యూటిఎఫ్ డిమాండ్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

పాఠశాల నిర్వహణ గ్రాంట్స్ వెంటనే విడుదల చేయాలని టిఎస్‌యూటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుకోవెల శ్యామ్‌సుందర్, రాష్ట్ర కమిటి సభ్యుడు తులసి ఆగమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల గ్రాంట్స్ విడుదల చేయకపోవడంతో పాఠశాలల్లో అసౌకర్యాలు పెరిగిపోయి విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారాని వారు తెలిపారు. ప్రభుత్వం వెంటనే గ్రాంట్స్ విడుదల చేసి ప్రతి పాఠశాలకు సర్వీస్ వర్కర్స్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే అన్ని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## తపాల శాఖపై అవగాహన సదస్సు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ ద్వారా అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ దురిశెట్టి రాజేశం ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్ట్‌మాస్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి సురక్ష యోజన భేటి బచావో బేటి ఫడావో జీవన జ్యోతి భీమా యోజన అటల్ పెన్షన్ యోజన ప్రమాద భీమా గ్రామీణ తపాలా భీమా లాంటి పథకాలలో తక్కువ ప్రీమియం ఎక్కువ బోనస్‌లాంటి అవకాశాలు ఉన్నాయాని అలాంటి పథకాలు తపాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయని ఇట్టి ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మైస లక్ష్మి కార్యదర్శి ప్రవీణ్, సామాజిక కార్యకర్త విష్ణువర్ధన్ రాజు, శేఖర్, రామకృష్ణ, ఉమేష్, నాగార్జున, నరేష్, రవితేజ, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక కుల బహిష్కరణపై అంక్షలను బహిష్కరించాలి

### -ఎమ్మెల్యేను కలిసిన కొండ్రికర్ల ముదిరాజ్ సంఘు సభ్యులు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలం కొండ్రికర్ల గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ రాష్ట్ర నాయకులు, గ్రామ సంఘ నాయకులు, సభ్యులు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుని శుక్రవారం కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ కొండ్రికర్ల గ్రామ ముదిరాజ్ కుల సభ్యులపై గ్రామ విడిసి కమిటి విధించిన సామాజిక కుల బహిష్కరణ, విధించిన అంక్షలపై స్పందించి బహిష్కరణ ఎత్తివేసేలా చర్యలు తీసుకుని ముదిరాజ్‌లకు న్యాయం చేయాలని, విడిసితో సామరస్యకంగా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోట్ల పుష్పలత మాట్లాడుతూ ముదిరాజ్‌లపై పెట్టిన అంక్షలు ఎత్తివేత దిశగా గ్రామంలో పర్యటించి వారితో సమావేశం ఏర్పాటు చేసి వారికి మానసికంగా ధైర్యాన్ని ఇచ్చి ఈ సమస్య పరిష్కార దిశగా ప్రయత్నం చేస్తూ వారికి సూచనలు, ధైర్యాన్ని నింపి వారితో మాట్లాడినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంఘు సభ్యులు బండి కృష్ణ ముదిరాజ్, న్యాయవాదులు పిల్లి మధు, ఎద్దుల తిరుపతి, కృష్ణమూర్తి, రేగుంట గంగారాజం, రాములు, రాజుల బాబయ్య, నారాయణ, ఉరుమడ్ల భూమేష్, పులి నర్సయ్య, మారంపల్లి లక్ష్మినర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బిజెపి నాయకుడు నవీన్‌కుమార్

### -రూ.10వేల ఆర్థిక సాయం అందించి అండగా నిలిచిన వైనం

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని వాల్గొండ గ్రామంలో ఇటీవల గుంటి బర్నమ-అమృత భార్యభర్తలు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బిజెపి నియోజకవర్గ నాయకుడు సురభి నవీన్‌కుమార్ శుక్రవారం పరామర్శించారు. అనంతరం తల్లిదండ్రులు మృతిచెందగా వారి పిల్లలకు ఆర్థిక సాయం నిమిత్తం రూ. 10వేలను అందించి నవీన్‌కుమార్ అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు ముద్దం సత్యనారాయణ, బిజెవైఎం మండలాధ్యక్షుడు పందిరి నాగరాజు, ఉపసర్పంచ్ రమేష్, డా.స్వామి, మనోజ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# కేజిబివి సమస్యలు పరిష్కరించాలి

## టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్ రెడ్డి

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :



కేజిబివి ఉపాధ్యాయిలు సమస్యలను పరిష్కరించాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో దోర్నాల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేస్తామని 8 సంవత్సరాలు గడిచిన ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని అన్నారు.వెట్టి చాకిరి చేస్తున్నమని మొర పెట్టుకుంటున్న సమస్యలు పరిష్కరం లేదని అన్నారు. క్రమబద్ధికరణ, సర్వీసు రూల్స్ లేవు అని అన్నారు.హెల్త్ కార్డ్స్,వేతనాలు, వాటిపైన ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. సమస్యల పరిష్కరినికి కలెక్టరేట్ ముట్టడని ఉపాధ్యాయిలు పాల్గొన్ని విజయవంతం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో దూమాల రఘునాథ్ రెడ్డి, హన్మంతరెడ్డి, పురుషోత్తం, రవీందర్, అంజయ్య, వాసు దేవరావు, హన్మండ్లు , శ్రీధర్, చంద్రశేఖర్, మాలతి పాల్గొన్నారు.

## వెదురుగట్టలో బస్తి సంపర్క్ అభియాన్

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామంలో బస్తీ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు బిజేపి రాష్ట్ర ఎస్‌సి అధికార ప్రతినిధి ఉమ్మడి కరీంనగర్ జిల్లా బస్తి సంపర్క్ అభియన్ కో కన్వీనర్ జాడి బాలరెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోడి ప్రజా సంక్షేమాల పథకాలు ఎస్.సి. కాలనీలో పథకాల అమలు మోడి ప్రభుత్వ పనితీరుపై కరపత్రాలలను ఇంటింటికి పంచుతూ ప్రచారం చేశారు. మోడి ప్రభుత్వం దళితుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. ఉచిత రేషన్ బియ్యం, ఉచిత కరోనా వ్యాక్సిన్, మరుగుదొడ్డి నిర్మాణానికి 12వేలు, పిఎం సమ్మాన్ నిధి ద్వారా 6వేలు, వ్యాపారం చేసుకునేందుకు రుణాలు, సుఖన్య సమృద్దియోజన లాంటి పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్‌సి మోర్చా నాయకులు శంకర్, కొత్తపల్లి మండల ఎస్‌సి మోర్చ కార్యదర్శి బండారి శ్రావణ్‌కుమార్, పశ్చిమ ఒబిసి కార్యదర్శి చంద్రగిరి వేణు, బాలకృష్ణ, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## సెస్ ఎన్నికలను నిబందనాలు పకడ్బందిగా అమలు చేయాలి

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :



సెస్ ఎన్నికలను నిబందనాల ప్రకారం పకడ్బందిగా అమలు చేయాలని కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి నాగరాజు అన్నారు .శుక్రవారం నిర్వహించిన సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 15 పోటి జరుగుతున్న స్ధానాలను రిజర్వేషన్లు నిబందనాల ప్రకారం అమలు చేయాలని అన్నారు.జిల్లాలోని మండలలోని రిజర్వేషన్లు మారకపోవడంతో ప్రాంతలలో ఉన్న మిగత కేటగిరి వారికి పదవులు లేక నష్టం జరుగుతుందని అన్నారు. అధిపత్య కులాలకు అనుకులాంగా రిజర్వేషన్లు రాజకీయ అండదండాలతో మార్చుతున్నారని దీనితో అనగారిన వర్గాల వారికి నష్టం జరుగుతుందని అన్నారు.సెస్ ఛైర్మన్ స్ధానానికి రిజర్వేషన్లు ఖచ్చితంగా కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యం, రాజు, మనోజ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్య

కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త

మద్యానికి బానిసై తీవ్ర మనస్ధాపానికి గురై యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య పాల్పడిన ఘటన కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ మండలం బొమ్మకల్ గ్రామానికి చెందిన కాయితోజు అశోక్ (35) విద్యుత్ మోటర్లు మరమ్మత్తులు చేస్తూ జీవించేవాడు. గత పది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంట్లోనే ఉంటున్నాడు. తీవ్ర మనస్తాపం చెందిన అశోక్ గురువారం రాత్రి పురుగుమందు తాగి ఆత్మహత్య పాల్పడ్డారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## గీతకార్మికులకు కేసీఆర్ సేవాదళం టీ షర్ట్స్ పంపిణీ

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని రేగడిమద్దికుంట గ్రామంలోని గీతకార్మికులకు కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్మికులకు కేసీఆర్ సేవావదళం జిల్యా అధ్యక్షుడు, ఎంపీటీసీ దండే వెంకన్న టీ షర్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ కేసీఆర్ సేవాదళం పేరున అనేక సేవాకార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్నామని అందులో భాగంగా పెద్దపల్లి నియోజకవర్గంలో మున్సిపల్ మండల గ్రామాల కమిటీలు త్వరలో ఏర్పాటు చేస్వామని అన్నారు. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోరుతూ అందరికి అనేక సంక్షమ పథకాలు ప్రవేశపెడుతున్న కేసీఆర్ పేరుతో కేసీఆర్ సేవాదళం ఏర్పాటు చేయడం అభినందనీయమనీ గీతకార్మికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బొద్దుల లక్ష్మణ్‌కు కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం బృందం అమరగాని శ్రీనివాసగౌడ్, బొద్దుల వెంకన్న, నేవురి కుమార్, సాయినాథ్, తెరాస నాయకులు, గౌడసంఘం నాయకులు, గ్రామరైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న 'మేముసైతం గ్రామ సేవ కై ఫౌండేషన్'

మానకొండూర్,ప్రభాతవార్త :



మానకొండూరు మండలం గట్టుదుద్దెనపల్లి గ్రామానికి చెందిన "మేము సైతం గ్రామ సేవకై" ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద బాధిత కుటుంబాలకు నగదు, బియ్యం పంపిణీ చేస్తూ ఆర్థికంగా అండగా నిలుస్తున్నారు. మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామానికి చెందిన 12మంది యువకులు కలిసి 'మేము సైతం గ్రామ సేవకై' ఫౌండేషన్ స్థాపించి నేటికి యేడాది అవుతుంది. ఫౌండేషన్ స్థాపితం నుండి ఏడాది కాలంలో గ్రామంలో మృతి చెందిన 12మంది నిరుపేద కుటుంబ సభ్యులకు మేము సైతం గ్రామ సేవకై ఆధ్వర్యంలో 50కేజీల బియ్యం, 2వేల రూపాయల నగదు ను అందజేస్తూ వారికి అండగా నిలుస్తూ భరోసా కల్పిస్తున్నారు. అంతేకాకుండా ఫౌండేషన్ స్థాపించి ఏడాది పూర్తయిన సందర్భంగా నేటి నుండి గ్రామంలో ఎవరైనా మృతి చెందుతే ఆ మృతుడి కుటుంబ సభ్యులకు దహన సంస్కారాలకు గాను రూ.5వేల నగదు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేము సైతం గ్రామ సేవకై ఫౌండేషన్ సభ్యులు మడ్డి మల్లిఖార్జున్, మ్యాధరి తిరుపతి, గంగిశెట్టి శివకుమార్, పంజాల రమేష్, మడ్డి నరేష్, మ్యాధరి మల్లేశం, బోడ్ల శ్రీనివాస్, మడ్డి శ్రీనివాస్(కావేరి సీడ్స్), బండపల్లి అజయ్ శివ, మడ్డి శ్రీకాంత్(వార్డ్ మెంబర్),మొలుగురి నగేష్, మడ్డి మనోహర్ ఉన్నారు.




## మృతి చెందిన అధికారి కుటుంబంకు ఆర్థిక సహాయం

రామగిరి, నవంబర్25, ప్రభాతవార్త



మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని సివిల్ విభాగంలో పని చేస్తున్న బాల్‌రాజ్ జూనియర్ ఇంజనీరు(జేఈ) నాలుగు నెలల క్రితం మృతి చెందారు. ఈ క్రమంలో ఏరియాలోని అధికారుల ఆధ్వర్యంలో వారి కుటుంబంకు ఆర్థిక సహాయంను శుక్రవారం అందించారు. వివరాల్లోకి వెళ్ళితే గత నాలుగు నెలల క్రితం మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా సివిల్ విభాగంలో పని చేస్తున్న బాల్‌రాజ్ జూనియర్ ఇంజనీరు (జేఈ) గుండె పోటుతో మరణించారు. కాగా వారి కుటుంబంకు ఆర్థిక సహాయంలో భాగంగా ఏరియాలోని అధికారులందరు కలిసి రూ.22లక్షల 22వేల రూపాయలను జమ చేసి చెక్కును ఏరియా జనరల్ మేనేజర్ తన్నీరు వెంటేశ్వరరావు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ3 ఎస్‌ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి, ఏరియా ఇంజనీరు ఎలీషా, అధికారుల సంఘం అధ్యక్షులు మచ్చగిరి నరేందర్, అధికారుల సంఘం నాయకులు నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్, ఏరియా సేఫ్టీ అధికారి వెంకటరమణ, సివిల్ ఎస్‌ఈ పద్మరాజు, ఫారెస్టు డిజీయం బానోతు కర్ణ నాయక్, ఎస్‌ఎస్‌ఓ ఇనుగాల లక్ష్మినారాయణ, ఫైనాన్స్ ఏజీఎం శ్రీనివాసులు, ఐఈడి చంద్రశేఖర్, తదితరులున్నారు.

## పదోన్నతులు బదీలిలు షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలి

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :

పదోన్నతుల బదీలిలు షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని బిసిటిఎ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్ గౌడ్ డిమాండ్ చేశారు.శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ప్రాథమిక పాఠశాలల్లో కనీస సామర్థ్యాలు సాధించడానికి అమలు టాస్క్ పోర్స్ పేరుతో టీంలను ఏర్పాటు చేసి ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయిలను భయాందోళనకు గురి చేసే విధంగా అధికారుల ఉత్తర్వుల ఉన్నాయని అన్నారు. టాస్క్ పోర్స్ వెంటనే ఉపసహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలో కనీస వసతులు కల్పించడానికి తగినంత మంది ఉపాధ్యాయిలు లేకుండా విద్యార్థుల్లో కనీస సామర్ధాలు పెంపోందిస్తారో అధికారులు చెప్పాలని అన్నారు. ప్రశాంత వాతవరణంలో ఉపాధ్యాయిలు బోధన జరిపే విధంగా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో లక్ష్మినారయణ, మల్లేశం, రామ్‌గోపాల్,సుధాకర్, కృష్ణహరి, శ్రీనివాస్, తిరుపతి, అంజయన, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి డాక్టర్ కవ్వంపల్లి ఆర్థిక సహాయం

మానకొండూర్,ప్రభాతవార్త :



మండలం లోని ఊటూరు గ్రామానికి చెందిన దూడం ప్రకాష్ ఇటీవల రోడ్డు ప్రమాధంలో మృతి చెందారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసి, అన్ని విధాలుగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు బాధిత కుటుంబానికి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రూ.5వేల నగదును పంపించగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంగాని సునీల్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పల్లెల్లా లక్ష్మారెడ్డి, బీసీ సెల్ అద్యక్షులు పూరెల్ల చంద్రమౌళిగౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కనుకుంట్ల శ్రీనివాస్, నాయకులు శివారెడ్డి, రవీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మబాబోయ్.. కళాశాలలో గబ్బిలాలు

**- భయందోళనలో విద్యార్థులు**

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** పట్టణంలో నూతనంగా మున్సిపాలిటిలో కలిసిన వెంకట్రావుపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.ఎ.., బి.కాం. కోర్సుల్లో 160 మంది విద్యార్థులకు ప్రిన్సిపాల్ డా.బూర్ల చంద్రశేఖర్ పర్యవేక్షణలో 8మంది లెక్చరర్లచే నాణ్యమైన అన్ని సౌకర్యాలతో విద్యను బోధించిన తరగతి గదుల్లో పైకప్పులకు వేలాడుతున్న గబ్బిలాలను చూసి విద్యార్థులు అమ్మాబాబోయ్...అంటూ భయందోళనకు గురవుతున్నారు. పై కప్పుకు గబ్బిలాలు వేలాడటంతో విద్యార్థులు భయంభయంతో విద్యను అభ్యసిస్తున్నారాని విద్యార్థుల అసౌకర్యం దృష్ట్యా ప్రభుత్వ అధికారులు స్పందించి భవన తరగతి గదుల మరమ్మత్తులు చేయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. గత 6నెలలుగా కళాశాలలో గబ్బిలాలు పై కప్పుకు వేలాడుతూ తరగతి గదుల్లో మల, మూత్ర విసర్జన చేయడంతో విద్యార్థులు దుర్గంధంతో అసౌకర్యానికి గురవుతున్నారాని ఇట్టి సమస్యను పరిగణలోకి తీసుకుని సంబంధితాధికారులు స్పందించి కళాశాల తరగతి గదిలో గబ్బిలాల సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని విద్యార్థులు, తల్లిద ండ్రులు కోరుతున్నారు.






**చాలా సార్లు స్ప్రే చేశాం : ప్రిన్సిపాల్ డా.భూర్ల చంద్రశేఖర్**

కళాశాల తరగతి గదిలో స్లాబ్‌కు వేలాడుతున్న గబ్బిలాల సమస్యపై కళాశాల ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ డా.భూర్ల చంద్రశేఖర్‌ను 'ప్రభాతవార్త' వివరణ కోరగా... తరగతి గదిలో పై కప్పుకు వేలాడుతున్న గబ్బిలాలను తొలగించేందుకు పలురకాల రసాయనాల స్ప్రేలను చాలాసార్లు వినియోగించినా లాభం లేకపోయిందని తెలిపారు. గబ్బిలాలతో ఎలాంటి ఇబ్బందులు ఉండవని వాటికి భయపడాల్సిన అవసరం లేదని భరోసా ఇవ్వడం కొసమెరుపు.

# పేద ప్రజల అభ్యున్నతే సిఎం కేసీఆర్ ధ్యేయం

**- విద్యా, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి**
**- ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన వారందరికీ అందాలి**
**- అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి**
**- లబ్దిదారుల ఎంపికలో నిర్లక్ష్యం వహించవద్దు**
**- విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు**
**- జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ ఛైర్‌పర్సన్ దావ వసంతసురేష్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రంలో పేద ప్రజల అభ్యున్నతి,విద్యా వైద్యరంగంపై సిఎం కెసిఆర్ ప్రత్యేక దృష్టి పెట్టాడని జగిత్యాల జిల్లా జెడ్పి ఛైర్మన్ దావ వసంతసురేష్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ ఛైర్‌పర్సన్ దావ వసంతసురేష్ అధ్యక్షతన స్థాయి సంఘ సమావేశములు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు.ఇట్టి స్థాయి సంఘం సమావేశంలో ఇంచార్జి సిఈఓ ఎస్ రామానుజాచార్యులు,జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,జిల్లా పరిషత్ సభ్యులు,సంబంధిత శాఖల అధికారులు హాజరైనారు.విద్యా,వైద్య ఆరోగ్యస్థాయి సంఘ సమావేశంలో ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ తెలంగాణలోని పది జిల్లాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చదువులో వెనుకబడి ఉన్నాయని తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 8 జూనియర్ కళాశాలలు,ఒక డిగ్రీ కళాశాల జగిత్యాల జిల్లాలో మంజూరు కాబడినవని,విద్యార్థుల సంఖ్య కూడా పెరిగిందని, బిసి, ఎస్‌సి, ఎస్‌టి రెసిడెన్షియల్ కళాశాలలను స్థాపించడం జరిగిందని తెలిపారు. జగిత్యాలకు మంజూరు అయిన ప్రభుత్వ జూనియర్ కళాశాలను కరీంనగర్ నిర్వహిస్తున్నందున బిసి సంక్షేమ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేసినారు.ఇట్టి కళాశాల జగిత్యాలలో నిర్వహించి ఉంటే జగిత్యాల విద్యార్థులకు 50% రిజర్వేషన్ ఉండేదని,కరీంనగర్‌లో నిర్వహిస్తున్నందున విద్యార్థులు



నష్టపోతున్నారని తెలిపారు.ఛైర్‌పర్సన్ సమావేశానికి హాజరైన అధికారులు మండలాల వారిగా పూర్తి సమాచారంతో రావాలని కోరినారు.కథలాపూర్ జెడ్పిటిసి నాగం భూమయ్య మాట్లాడుతూ జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో మరణాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆసుపత్రిలపై ప్రజలకు నమ్మకం పోయిందని, ముందస్తు అనుమతి లేకుండా స్థాయి సంఘ సమావేశంనకు గైర్హాజరు అయిన జనరల్ ఆసుపత్రి పర్యవేక్షణకుల పైన చర్యలు తీసుకోవాలని, ఇందుకొరకు తెలంగాణ ప్రభుత్వానికి,వైద్య ఆరోగ్య మంత్రికి జిల్లా ప్రజాపరిషత్, జగిత్యాల తరపున లేఖ వ్రాయాలని కోరినారు. ఛైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించుటకు,ముఖ్యమంత్రి మన ఊరు మన బడి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం రూ.లు.1.25 లక్షలు వెచ్చిస్తున్నారని, అలాగే వైద్యంపై మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలో మాతాశిశు సంక్షేమ కేంద్రం,మెడికల్ కాలేజి ప్రారంభమైనాయని తెలిపారు. సాధారణ ప్రసవాలు జరుపుటకై ఆదేశాలు ఇవ్వడమైందని, వ్యవసాయంపై మాట్లాడుతూ జిల్లాలోని రైతు వేదికలను రైతులందరు ఉపయోగించుకోవాలని అన్నారు. సఖీ కేంద్రాన్ని అందరు వినియోగించుకోవాలని, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, వారికి రక్షణ కల్పించే చట్టాలపై, అవగాహన కల్పించాలని, గ్రామీణ ప్రాంతాలలో మహిళా ప్రజా ప్రతినిధులు, మహిళా అధికారులు,మహిళా సంఘాల ద్వారా సమావేశాలు ఏర్పాటు చేసి సఖిపై అవగాహన కల్పించాలని కోరినారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల సంఖ్య పెంచడానికై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళలు,బాలికలపై హింసను అంతం చేయడానికి క్రియాశీలతతో ఏకం కండి అనే పోస్టర్‌ను ఛైర్‌పర్సన్ ఆవిష్కరించారు. విద్యుత్ సమీక్షపై ఛైర్‌పర్సన్ వసంతసురేష్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలందరికీ ఎల్లవేళలా విద్యుత్ అధికారులు అందుబాటులో ఉండి నాణ్యమైన విద్యుత్‌ను,మెరుగైన సేవలు అందించాలని కోరినారు.ఇట్టి విషయంలో చొరవ చూపాలని జిల్లా పంచాయితీ అధికారి ఆదేశించారు.ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# గాంధీజీ కలలు కన్నా స్వరాజ్యమే సీఎం ధ్యేయం

**- ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి**

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల్లో మౌళిక వసతులు కల్పనకు దేశంలో ఎక్కడా లేని విధంగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఆశన్నపల్లి గ్రామంలో రాష్ట్రీయ గ్రామీణ స్వరాజ్ యోజన 20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించి గ్రామపంచాయతీ భవనాన్ని శుక్రవారం ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ముందుగా గ్రామానికి వచ్చిన పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి సర్పంచ్ మంద రమ-వెంకన్న పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం నూతన గ్రామాపంచాయతీని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలను గ్రామ పంచాయతీలకు మంజూరు చేస్తున్నారన్నారు. గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ,మౌళిక వసతులు రూపకల్పనకు కృషి చేస్తూ ముందుకు పోతున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పలు అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం చిన్న పంచాయతీలను గ్రామపంచాయతీలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఏర్పాటు చేశారన్నారు. చిన్న పంచాయతీలకు గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు పరిపాలన అందుబాటులోకి వస్తుందని,గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు రోడ్లు,డ్రైనేజీలు,కల్వర్టర్లు నిర్మిస్తున్నామన్నారు. గ్రామాలకు ఇంతలా అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎల్లవేళాలా మన అందరం తోడుండాలని తెలిపారు. సంక్షేమ పథకాల పొందిన ప్రతి ఒక్కరి ఇంటి మీద టిఆర్ఎస్ జండా ఎగరవేయాలని అన్నారు. మడిపెల్లి కాలనీ నుంచి ఆశన్నపల్లెకు,అంకంపల్లెకు తారు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని ఈ వేసవికాలంలో రహదారి పనులు పూర్తి చేస్తామన్నారు. 2014 ముందు గ్రామాలు ఎలాంటి అభివృద్ధి లేదని సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ఈ ఎనిమిదేళ్ల కాలంలో గ్రామాలు ఎంతో అభివృద్ధి సాధించాయి అన్నారు. టిఆర్ఎస్





ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి ఏదోరకంగా సంక్షేమ పథకం అందుతుంది అన్నారు. సొంత స్థలం ఉన్న వారికి ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలకు కూడా నిధులు మంజూరు చేస్తుంది అన్నారు. రైతులకు ఇప్పటికే 50 వేల రుణం మాఫీ అయిందని త్వరలో మరో 50 వేల రుణం మాఫీ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది అన్నారు. ఎంతో అభివృద్ధితో ముందుకు పోతున్న గ్రామాల ప్రజలు టిఆర్ఎస్ పార్టీని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్, జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,సర్పంచ్ మంద రమ వెంకన్న, ఎంపీడీవో రామ్మోహన్‌చారి, సింగిల్విండో ఛైర్మన్ లు చదువు రామచంద్రారెడ్డి, గజవల్లి పురుషోత్తం, అనిల్, రైతుబంధు కోఆర్డినేటం నిదానపురం దేవయ్య,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజకుమార్‌యాదవ్, మార్కెట్ ఛైర్మన్ కొట్టే సుజాత రవీందర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఆల్ఫోర్స్ ఇ టెక్నో విద్యార్థులు






**జగిత్యాల,ప్రభాతవార్త :** విద్యార్థులకు చదువుతో పాటు సోషల్ అవేర్నెస్‌ను కల్పించే ఉద్దేశంతో పోలీసు వారి విధులు, వాటి నిర్వహణ తెలియజేయు క్షేత్ర పర్యటనలో భాగంగా శుక్రవారం ఆల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్ విద్యార్థులు జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ను సందర్శించారు. ఈ సందర్భంగా జగిత్యాల పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ రాము విద్యార్థులకు రోడ్డు సేఫ్టీలో భాగంగా ట్రాఫిక్ సిగ్నల్స్,ట్రాఫిక్ రూల్స్, హెల్మెట్స్ ధరించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల నష్టాలు,ఆల్కహాల్ అనాలసిస్ వంటి అంశాలను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. జగిత్యాల పట్టణ ఎస్ఐ బి.సంజీవ్ విద్యార్థులకు రోజువారి జనరల్ డైరీ,రిసెప్షన్,ఎఫ్ఐఆర్ నమోదు ప్రక్రియ, సిసి కెమరాల పర్యవేక్షణ,ఆయుధాల రికార్డు,వైర్లెస్ సెట్ ఆపరేటింగ్ సిస్టం, నేరాల యొక్క రికార్డులను ఆన్లైన్ చేయడం వాటిని,మహిళల భద్రత సంబంధించి షీటీమ్స్ నిర్వహణ, వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ కిషోర్, ఎస్సైలు సంజీవ్,ట్రాఫిక్ ఎస్సై రాము, కానిస్టేబుల్స్ జితేంధర్, రమేష్, లకుపతి, ట్రాఫిక్ కానిస్టేబుల్ మురళి పాల్గొన్నారు.

# ఓదెల రైల్వే స్టేషన్‌లో పలు రైళ్ళను హాల్టింగ్ చేయాలని జీఎంను కోరిన టిఆర్ఎస్ నాయకులు

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలోని కొలనూర్ రైల్వే స్టేషన్ వద్ద రైల్వే బ్రిడ్జిని తనిఖీలు భాగంగా ఓదెల టిఆర్ఎస్ నాయకులు దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్‌ను కలిసి ఓదెల రైల్వే స్టేషన్‌లో రామగిరి అజిని, తిరుపతి ఎక్స్‌ప్రెస్ ఆగుట గురించి ఫ్లాట్‌ఫారంపై షెడ్లు, టాయిలెట్స్ నిర్మాణం కంప్యూటర్ బుకింగ్ ఏర్పాటు కొరకై జీఎం అరుణ్ కుమార్‌కు మెమొరండం అందజేసి రైలు హాల్టింగ్‌కు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ డైరెక్టర్ బోడకుంట నరేష్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోలోజు రమేష్, ఓదెల మల్లిఖార్జున దేవస్థానం డైరెక్టర్ చింతం వెంకటస్వామి, రైతు సంఘం మండల ప్రెసిడెంట్ బుద్దె పోశెట్టి తదితర నాయకులు పాల్గొన్నారు.



# ప్రజా స్వామ్యంగా గెలిచిన ప్రభుత్వాన్ని కూల్చేందుకు మోడికంకణం కట్టుకున్నారు

- శాసనసభ్యులను లొంగదీసుకునేందుకు ప్రయత్నాలు
- 2014లో రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్నారు
- దేశంలోనే మన రాష్ట్రం అభివృద్ధిలో ముందంజ
- మార్కెట్ కమిటిలలో రిజర్వేషన్ తెచ్చింది కేసీఆర్
- ఘనంగా మార్కెట్ కమిటి ప్రమాణస్వీకారోత్సవం
- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్



**చొప్పదండి ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా స్వామ్యంగా ప్రజల ఓటుతో గెలిచిన ప్రభుత్వాన్ని ప్రధాని మోడి కూల్చేందుకు కంకణం కట్టుకున్నారని ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్ అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలో జిఆర్‌ఆర్‌ఆర్ గార్డెన్‌లో నూతనంగా నియమించబడిన మార్కెట్ కమిటి ప్రమాణ స్వీకారోత్స వంలో ఆయన పాల్గొని మాట్లాడారు మోడి ప్రభుత్వం ఎమ్మెల్యేలను లొంగదీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. మోడి రాష్ట్రానికి చేసింది ఏమి లేదని, రైతులను పట్టించుకోవడంలేదని అన్నారు. 2014లోనే మోడి ప్రధానిగా ఉన్నప్పుడు రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని పేర్కొన్నప్పటికి ఇప్పటికి రైతు పరిస్థితి ఆధ్వన్నంగా ఉందని అన్నారు. మనరాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలోలేవని అన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి చంద్రశేఖర్రావు మన ఉద్యమాల ద్వారా తెలంగాణాను సాధించుకున్నామని తెలంగాణ రైతులు ఇబ్బందులు పడవద్దని తెల్సు కుని రైతులకు 24 గంటల విద్యుత్‌ను అందిస్తూ రైతు పక్షపాతిగా ఉన్నారని అన్నారు. తెలంగాణలోని ప్రతి ఎకరాకు నీటిని అందించేందుకు కృషి చేసి లక్షల ఎకరాలకు సాగు నీరును అందిస్తున్నారని అన్నారు. బిజేపి, కాంగ్రెస్ పార్టీలు చేసిందేమిలేదని తెలిపారు. రైతులకు రైతు, రైతుబందు ద్వారా ఇప్పటివరకు వేలకోట్ల రూపాయలను రైతులకు అందించిందని అన్నారు. బిజేపి రాష్ట్ర అధ్యక్షులు బండిసంజయ్ చేసిందేమిలేదని ఆరోపించారు. చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్‌మాట్లాడుతూ రైతుల కన్నీటి బాదలను తెల్సు కున్న రాష్ట్రముఖ్యమంత్రి చంద్రశేఖర్రావు రైతుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారనిఅన్నారు. రైతుబందు, రైతుబీమ ద్వారా రైతు కుటుంబలకు లబ్ది కలుగుతుందని అన్నారు. మార్కెట్ కమిటి పాలకవర్గం సమన్వయంతో పనిచేసి రైతుల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. అనంతరం మార్కెటింగ్‌శాఖ అధికారి పద్మవతి మార్కెట్ కమిటి పాలక వర్గానికి ప్రమాణస్వీకారం చేయించారు. మార్కెట్‌కమిటి అధ్యక్షులుగా గడ్డం చుక్కారెడ్డి, ఉపాధ్యాక్షులుగా చీకట్ల రాజశేఖర్, పాలకవర్గ సభ్యులుగా గాండ్ల శ్రీనివాస్, బైరగోని ఆనందం, దుబ్బాకమల్లేశం, దీటి మధు, ఏనుగు స్వామిరెడ్డి, వడ్లూరి భూమయ్య, ఉస్కేమల్ల మధు, చొక్కల్ల తిరుపతి, తాళ్లపల్లి రాజమల్లయ్య, మారం రాజు, తొడుపునూరి వెంకటేష్, నలుమాచు కాశీనాథం, తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన గడ్డం చుక్కారెడ్డి మాట్లాడుతూ ఉద్యమ నాయకులను రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్రావు,పురపాలక శాఖమంత్రి కె.టి. రామరావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్, చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్‌లు గుర్తించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో టిఆర్‌ఎస్‌పార్టీ విజయానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్స న్ కునమల్ల విజయ, మాజీ ఎమ్మెల్సీ నారదసు లక్ష్మణ్‌రావు, జడ్పీటీసీ మాచర్లసౌజన్యవినయ్‌కుమార్, చొప్పదండి వైస్‌చైర్‌పర్స న్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు పొన్నం అనిల్‌కుమార్, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, టిఆర్‌ఎస్‌పార్టీ మండలశాఖ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, విడిసి చైర్మెన్ కొత్తూరి రాజేందర్, చీకట్ల లచ్చయ్య, పలువురు టిఆర్‌ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి - జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ 47వ వార్డు టిఆర్‌నగర్‌లో మండల పరిషత్ పాఠశాలలో 35.64 లక్షలతో ,48వ వార్డులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియం స్కూల్‌లో 40 లక్షలతో,9వ వార్డు ధరూర్ క్యాంప్‌లో 40 లక్షలతో మౌలికసదుపాయాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్. అనంతరం టిఆర్‌నగర్‌లో అంగన్వాడీ స్కూల్‌ను సందర్శించి పిల్లల పౌష్టికాహారం పరిశీలించి,బస్తీ దవాఖానను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్‌లు చాంద్‌పాషా, ఒద్ది శ్రీలత, రామ్మోహన్‌రావు, ఎస్ఎంసి చైర్మన్‌లు శ్రీహరి, అమీనొద్దిన్, ఎల్లయ్య, రామాలయ చైర్మన్ బ్రహ్మాండబేరి నరేష్, నాయకులు కొండ శ్రీనివాస్, బాబాగౌడ్, సుమన్, వొంటి పులిరాము, కృష్ణమూర్తి, అలీం, శ్రీరామ్, బిక్షపతి, విఘ్నేష్, అమీన్, హుస్సేన్, ఫోరే, బాబా మియా, ప్రశాంత్, రాజు, మధు, సుధాకర్, నయిం, ముకేష్, ఖన్నా, కార్మిక విభాగం పవన్, గంగాధర్, మహేష్, ఎంఈవో గాయత్రి, ఈఈ ఎచ్ ఖాన్, నాయకులు, విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ ఉన్నతమైనది

- చిన్ననాటి నుండే తన గోల్ ఎంపిక చేసుకోవాలి
- ఎంచుకున్న రంగాన్ని సాధించడానికి నిరంతరం కృషి చేయాలి
- కన్న తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలి - ఏస్థాయిలో ఉన్న సొంత ఊరును,కన్న తల్లిదండ్రులను,గురువులను మరిచిపోవద్దు
- శాతవాహన యూనివర్సిటీ ఉపకులాపతి డా.శంఖశాల మల్లేష్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** విద్యార్థి దశ ఎంత ఉన్నతమైనదని, చిన్ననాటి నుండే తను ఎంచుకున్న రంగంలో విజయం సాధించాలంటే కటోర శ్రమ చేస్తేనే అది సాధ్యమవుతుందని శాతవాహన యూనివర్సిటీ ఉపకులాపతి డా.శంఖశాల మల్లేష్ పేర్కొన్నారు.జగిత్యాల ఆగాజ్-2022 స్థానిక రామకృష్ణ డిగ్రీ,పిజీ కళాశాల బిఎస్‌సి విద్యార్థుల ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు రెడ్డి ఫంక్షన్ హాల్లో గురువారం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి శాతవాహన విశ్వవిద్యాలయం ఉప కులపతి డా.శంఖశాల మల్లేష్ విచ్చేసి,మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండే క్రమశిక్షణతో ఉండి తను ఏదో ఒకగొప్ప వ్యక్తిగా అభివృద్ధి చెందాలని మనసులో అనుకొని ఆ విజయం సాదించేవరకు నిరంతరం పట్టుదలతో కృషి చేయాలన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవిస్తూ వారు చేప్పే ప్రతి విషయాన్ని మన అభివృద్ధికి అనుకొని ముందుకు సాగాలని అప్పుడే ఆ విద్యార్థి ఉన్నత మార్కులతో పాటు వాడించుకున్న విజయం సాధించడానికి ఎంతో సులువుగా ఉంటుందన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులకు ఇష్టమైన రంగం వైపే పయనించేలా ప్రోత్సహించాలని వారికి ఇష్టంలేని రంగాన్ని తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే విద్యార్థులు చదవలేక వెనుకబడి పోతారని అందుకే విద్యార్థులను వారి వారి ఇష్టాల అనుగుణంగా ప్రోత్సహిస్తే వారించుకున్న రంగంలో గొప్ప వ్యక్తులుగా అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. విద్యార్థులు చదువు పూర్తయిన పిదప ఏ స్థాయిలో ఉన్న సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ సొంత గ్రామాన్ని తల్లిదండ్రులను ఉపాధ్యాయులను మరువకుండా ఉన్నప్పుడే వారు చేసే పనిలో తృప్తి ఉంటుందని పేర్కొన్నారు. స్ఫూర్తిదాయకమైన సందేశాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కొక్కుల రాజేంధర్, పిజి. ప్రిన్సిపల్ వెంకట రమేష్,ప్లేస్ మెంట్ ఆఫీసర్ బి.మల్లేషం, ఉపాధ్యాయులు ఎమ్.శ్రీనివాస్, గాజంగి శ్రవణ్, ఇ.విజయ్‌కుమార్, ప్రభృతుల విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకై మార్గదర్శనం చేశారు. తదితర ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది,సైన్స్ విద్యార్థులంతా పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.




# అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం వరం

- నగర మేయర్ సునిల్ రావు



**కరీంనగర్ భగత్‌నగర్, ప్రభాతవార్త:** అయ్యప్ప దేవాలయంలో నిత్యాన్నదానమును ప్రారంభించడం భగవంతుడు ఇచ్చిన గొప్ప వరం అని నగర మేయర్ సునీల్ రావు అన్నారు. శుక్రవారం కరీంనగర్‌లోని భగత్‌నగర్ అయ్యప్ప దేవలయంలో స్వాముల కొరకు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని మేయర్ ప్రారంభించి స్వాములకు భిక్షను వడ్డించారు. ఈ సంభర్భంగా మేయర్ సునీల్ రావు మాట్లాడుతు ప్రతీ సంవత్స రం అయ్యప్ప దేవాలయంలో దీక్షలో వున్న స్వాములకు అన్నదాన కార్యక్రమాలు నిర్వాహించడం జరుగుతుందని అన్నారు. జనవరి 8వ తేది వరకు ఈ కార్యక్రమాన్ని అయ్యప్ప స్వాముల కొరకు దాతల సాహకారంతో నిర్వాహిస్తున్నట్లు తెలిపారు. అయ్యప్ప స్వామీ కరుణ కటక్షాలు ప్రతీ ఒక్కరికి ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ ఇఓ కాంత రెడ్డి, ఆలయ పూజరులు, అన్నదాత సతీష్, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# బీజేపి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరు

- గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి : సీపీఐ చాడ



**పెద్దపల్లి, నవంబర్25, ప్రభాతవార్త** బీజేపి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరు చేయాలని, అదే బీజేపికి ఏజెంట్లుగా వ్యవహరిస్తున్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి శుక్రవారం అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే పెద్దపల్లి పట్టణంలో గౌతం గోవర్ధన్ అధ్యక్షతన సమావేశం జరుగగా సీపీఐ కౌన్సి ల్ సమావేశంకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. దేశంలో ప్రశ్నించే గొంతులను బీజెపి నొక్కుతుందని ఆరోపించారు. అందులో భాగంగానే ప్రొఫెసర్ సాయిబాబా, వరవరరావు లాంటి వారిని అక్రమంగా జైల్లో పెట్టారని ఆరోపించారు. బీజేపి ప్రభుత్వం అంబానీ, అదానిలకు ఊడిగం చూస్తూ సామాన్య ప్రజల నడ్డి విరచే చర్యలుకు పాల్పడుతుందన్నారు. తదితర బీజేపి ప్రజా వ్యతిరేక విధానాలను నిలువరించడంకే మునుగొడులో జరిగిన ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు మద్దుతు ఇచ్చామన్నారు. త్వరలో బీజేపి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరుకు. అదే విధంగా బీజేపికి ఏజెంట్లుగా వ్యవహరిస్తున్న గవర్నర్ వ్యవస్థను రద్దు డిమాండ్‌తో పోరుకు సిద్ధంమౌడం జరుగుతందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర, పెద్దపల్లి జిల్లా నాయకులు కలవేన శంకర్, సదానందం, మోహన్, కనకరాజ్, మల్లయ్య, సునీల్, లక్ష్మణ్, సతీష్, ఓదెమ్మ, స్వామి, రాజరత్నం, సత్యనారాయణ తదితరలున్నారు.

# మంథని ప్రజల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకొండి

- జాయింట్ కలెక్టర్‌కు సునిల్‌రెడ్డి వినతిపత్రం

**మంథని - ప్రభాతవార్త:** మంథని మున్సిపల్ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వర పరిష్కారం చూపాలని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని మున్సిపల్ పరిధిలో నిర్మాణం అయిన డబుల్‌బెడ్‌రూం ఇండ్ల కేటాయింపులో అనేక అవకతవకలు జరిగాయిని ఎంపిక చేసిన వారిలో అర్హులైన వారు ఎంతమందిఉన్నారో ప్రజలకు తెలుపాలన్నారు. డబుల్‌బెడ్ రూం ఇండ్ల కేటాయింపులో అర్హులైన వారికి వచ్చే విధంగా బిజెపి ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. అదేవిధంగా జూలైలో వచ్చిన వరదల మూలంగా మంథని పట్ట ణంలో చాలా మేరకు ఇండ్లు నీటిలో మునిగిపోయాయని దీనితో మంథని పట్ట ణంలో కొట్లల్లో నష్టం వాటిల్లిందన్నారు. ప్రభుత్వం కేవలం భద్రాచలం, చెన్నూరు, భూపాలపల్లిలో స్పెషల్ ప్యాకేజీ ఇచ్చి మంథనిలో విస్మరించారని ఆయన పేర్కొన్నారు. వరదల్లో నష్టపోయిన ప్రతి ఇంటికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించాలని ఆయన కోరారు. వీటిపైన అధికారులు స్పందించి న్యాయం చేయని పక్షంలో మంథని ప్రాంతంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేపట్టుతీఆమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంథని పట్టణ అధ్యక్షుడు ఎడ్ల సదాశివ్, సీనియర్ నాయకులు భోగోజు శ్రీనివాస్, పోతరవేన క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఆడపడుచుల ఇంటివద్దకే కళ్యాణలక్ష్మి చెక్కులు

### - ఆడపడుచు కట్నంగా

### చెక్కుతో పాటు చీరలు పంపిణీ చేసిన ఎంపీపీ

ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండలంలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరుగుతుంది. గత రెండు రోజులుగా ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, రెవెన్యూ సిబ్బందితో కలిసి మండలంలో మంజూరైన 57 కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కొనసాగుతుంది. తెర్లుమద్దిలో 3, బదనకల్‌లో 5, మద్దికుంటలో 1, మోహినికుంటలో 1, చీకోడులో 4, చిప్పలపల్లిలో 7, నామాపూర్‌లో 2, గోపాల్‌పల్లెలో 1, రాంరెడ్డిపల్లెలో 1, ఆవునూర్‌లో 3, గూడెంలో 5, గూడూరులో 1, ముస్తాబాద్‌లో 11 చెక్కులను లబ్ధిదారులకు నేరుగా పంపిణీ చేశారు. ప్రతీ చెక్కుతో పాటు ఒక చీరను ఆడపడుచు కట్నంగా ఎంపీపీ జనగామ శరత్‌రావు అందించారు.

**కేటిఆర్ సూచన మేరకే లబ్ధిదారుల ఇంటివద్దకే చెక్కులు : శరత్‌రావు....**

ఎంపీపీ జనగామ శరత్‌రావు మాట్లాడుతూ ఆడపిల్ల పెళ్ళికి అప్పులపాలై ఇల్లు వాకిలి అమ్ముకున్న తెలంగాణ ప్రజల కష్టాలను ఎరిగిన వ్యక్తిగా తను సీఎం కాగానే ఆడపడుచు పెళ్ళి ఏ తల్లిదండ్రులకు బరువు కాకూడదనే సదుద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ మనసులోంచి పుట్టిన పథకమే ఈ కళ్యాణలక్ష్మి పథకమని పేదింటి ఆడపడుచు పెళ్ళిళ్ళకు మేనమామలాగా అండదండగా కేసీఆర్ నిలుస్తున్నారని అన్నారు. లబ్ధిదారులను ఉద్దేశించి ఏమామ్మ మీకు చెక్కులు ఎవరు పంపారు అని ఎంపీపీ అడుగగా మా అన్న కేసీఆర్ పంపాడు అని లబ్ధిదారులు గంభీరంగా తెలపడంతో అందరూ కరతాళధ్వనులతో ఆ ప్రాంగణమంతా మారుమోగించారు. తండ్రికి తగ్గ తనయుడుగా మంత్రి కేటిఆర్ కళ్యాణలక్ష్మి చెక్కను నేరుగా లబ్ధిదారుల వద్దకే వెళ్ళి ఇవ్వాలని వట్టి చేతులతో ఇవ్వకుండా వీలైతే ఆడపడుచు కట్నంగా చీరను బహుకరించాలని చెప్పారన్నారు. తెలంగాణలో ఆడపడుచులను ఎంతగా గౌరవిస్తున్నామో, ఆదరిస్తున్నామో, తెలియజేయడానికి ఈ పథకమే ఓ నిదర్శనమని అన్నారు. ఏ రాష్ట్రంలోనైనా కళ్యాణలక్ష్మిలాంటి పథకం ఉందా ఆలోచించాలని ప్రజలను కోరారు. కేసీఆర్, కేటిఆర్‌లకు ప్రజల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు.

**కళ్యాణలక్ష్మి పథకం వల్ల బాల్య వివాహాలు ఆగాయి :జడ్పీటీసీ**

జడ్పీటీసీ గుండం నర్సయ్య మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి పథకం పేదవారికి రెండు విధాలుగా ఉపకరించిందని, ఆడబిడ్డ పెళ్ళికి ఒక లక్షా నూట పదహారు రూపాయల సహాయం అందడమే కాకుండా చిన్న వయస్సులోనే పెళ్ళి చేయాలనే ఆలోచన తొలగిపోయేలా చేసిందన్నారు. బాల్య వివాహం చేస్తే కళ్యాణలక్ష్మి పథకం వర్తించదని గుర్తించిన ప్రజలు బాల్య వివాహాలను మానుకోవడం వల్ల ప్రజలకు ఈ పథకం వల్ల రెండు విధాలుగా మేలు చేకూరుతుందని అన్నారు. కళ్యాణలక్ష్మి చెక్కుతో పాటు లబ్ధిదారులకు ఎంపీపీ శరత్‌రావు దంపతులు చీరలను అందించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు కేసీఆర్‌కు, కేటిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మిద్దె రాములు వర్ధంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త :

అంతర్జాతీయ ఒగ్గు కళాకారుడు మిద్దె రాములు వర్ధంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. అంతర్జాతీయ ఒగ్గు కళాకారుడు, ఒగ్గు కథ పితామహుడు మిద్దె రాములు 12వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఒగ్గు కథ అంటే మిద్దె రాములు అని మిద్దె రాములు అంటే ఒగ్గు కథ. ఆయన గజ్జె కట్టి ఆడితే యావత్ తెలంగాణ ఉర్రూతలూగిందని గుర్తు చేశారు. ఆ పల్లెపదాల పాటగాడి గొంతు గట్ల మీదుగా సాగి పంట పొలాలన స్పృశించేది. తంగేడు పూలు తలలూపుతూ స్వాగతం పలికితే... పల్లెలు, తండాలు పరవశించేవి. ఒగ్గు కథ మూలవాసంగా నిలిచిన మిద్దె రాములు నేటితరం కళాకారులకు చరిత్రగా మిగిలారన్నారు. అక్షరజ్ఞానం లేకుండా ఆశు కవిగా ఆయన తరతరాలకు చెరగని సాంస్కృతిక సంపదగా నిలిచిపోయారన్నారు. గ్రామీణ ఒగ్గు కథకు అంతర్జాతీయ కీర్తిని ఆర్జించి పెట్టిన జానపద వైతాళికుడు మిద్దె రాములని, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం గ్రామ దేవతలకు సమర్పించే బోనం, నెత్తిన బోనమెత్తుకొని వడివడిగా నడవగలగడం నిజంగా నేర్పుతో కూడిన ఘట్టం. ఈ ప్రక్రియను తన జానపద కళారూపకంగా మలుచుకున్నాడన్నారు. మిద్దె రాములు. ఆశువుగా పలికే ఆయన ఒగ్గు కథ శ్రోతలను మంత్రముగ్దుల్ని చేస్తే అలవోకగా ప్రదర్శించే బోనం ప్రక్రియ అందరినీ తన్మయత్వానికి లోను చేసేదని, నెత్తిన ఎత్తిన బోనంపై నిలిపిన జ్యోతి ఆరకుండా ఎత్తిన బోనం సహా నేలపై పడుకుని రూపాయి నాణాన్ని నోటితే తీసే ఘట్టం అపూర్వమన్నారు. ఒగ్గు కథకు అంతర్జాతీయ స్థాయిలో దేశానికి వన్నె తెచ్చిన అంతర్జాతీయ ఒగ్గు కళాకారుడు మిద్దె రాములు తెలంగాణ సాంస్కృతిక ఉద్యమ చరిత్ర పుటల్లో మాత్రం చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్, ముఖేష్, సాహితీ, మమత, స్వప్న పాల్గొన్నారు.



## క్షౌర వృత్తిలో పెట్టుబడీదారి వ్యవస్థ రావద్దని డిమాండ్

### - ఇతర వర్గాల వారు రాకుండా జీవో ప్రవేశపెట్టాలి

### - జనగామ శ్రీనివాస్

ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు జనగామ శ్రీనివాస్ మాట్లాడుతూ అతి పురాతనంగా కొనసాగుతున్న సాంప్రదాయక నాయి బ్రాహ్మణ(మంగలి) కుల వృత్తిలోకి రిలయన్స్‌లాంటి పెట్టుబడిదారులు, ఇతర వర్గాల వారు రావద్దని, వారు మా వృత్తిలోకి రాకుండా, రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమాజంలో మనుషులు పుట్టుక నుండి చనిపోయేంత వరకు సమాజంతో మమేకమైన కులవృత్తి మా మంగలి కులం అని సామాజిక వైద్యులుగా గుర్తింపు పొందిన వారమని తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం పైన నాయి బ్రాహ్మణులకు ఈ వృత్తే జీవనాధారమని రాష్ట్రంలో సుమారు 70 వేల కటింగ్ షాపులు ఉండగా దాంట్లో పనిచేసే వారితో పాటు సుమారు 10 లక్షల మందికి ఈ వృత్తి జీవనాధారం అయిందన్నారు. ఒక్క గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే 22,500 కటింగ్ షాపులు ఉన్నాయంటే ఎంతమంది నాయి బ్రాహ్మణ సోదరులు ఎన్ని కుటుంబాలు ఈ వృత్తిని నమ్ముకొని ఉన్నాయో ప్రభుత్వాలు గుర్తించాలన్నారు. తెలంగాణలో మా వృత్తిలోకి పెట్టుబడిదారులు, ఇతర కులస్తులు వచ్చి మమ్ములను ఆర్థికంగా దెబ్బతీస్తున్నారని ఈ సమయంలో రిలయన్స్ పెట్టుబడిదారులు వేలాది కటింగ్ షాపులు పెడతాం అంటున్నారని, వారు షాపులు పెట్టినట్లయితే ఇప్పటికే వృత్తిపరంగా దెబ్బతిని ఆర్థికంగా వెనుకబడిన మా నాయి బ్రాహ్మణుల బ్రతుకులు రోడ్డుమీద పడే ప్రమాదం ఉన్నదని కావున గతంలో కూడా ఇలాంటి సంస్థలు వస్తాయని అన్నప్పుడు ఆనాటి మన ఉద్యమకారుడు కేసీఆర్ వీరిని అడ్డుకున్నారని గుర్తు చేశారు. మన రాష్ట్రంలో కేసీఆర్ నాయిబ్రాహ్మణులకు ఉచిత కరెంటుతో పాటు అనేక సంక్షేమ పథకాలతో ఆదుకుంటున్నారు కావున పెట్టుబడీదారులు మా వృత్తిలోకి రాకుండా వారికి అడ్డుకట్ట వేయాలని రాష్ట్ర ప్రభుత్వం మా వృత్తి మేమే చేసుకునే విధంగా జీవో ఇవా ్వలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.



## రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి

వేములవాడ, ప్రభాతవార్త :

స్వర్గీయ చెన్నమనేని రాజేశ్వరరావు శతజయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో నవంబర్ 27వ తేదీ నుండి 30వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి వాలీబాల్



టోర్న మెంట్ పనులను వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు పరిశీలించారు. శుక్రవారం టోర్నమెంట్ ఆర్గనైజర్ చెన్నమనేని శ్రీకు మార్, కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే రమేష్‌బాబు ఆధ్వర్యంలో పట్టణంలో 7వ రాష్ట్రస్థాయి సీనియర్ వాలీబాల్ పోటీలను నవంబర్ 27వ తేదీన రాష్ట్ర క్రీడాశాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ వాలీబాల్ టోర్నీలో పది మహిళా జట్లు, పది పురుషుల జట్లు పాల్గొంటాయని, టోర్నమెంట్‌లో పాల్గొంటున్న క్రీడాకారులకు సకల వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. క్రీడాభిమానులు పట్టణ ప్రజలు కళాశాల మైదానంలో జరిగే క్రీడాపోటీలను వీక్షించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు, కౌన్సిలర్లు, సింగిలి వ్యండో చైర్మన్ కృష్ణదేవరావు, వైస్ ఎంపీపీ ఆర్‌సిరావు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సేవలు గ్రామాల్లో విస్తరించాలి

### - వైద్యాధికారి మసూద్ అహ్మద్

చందుర్తి, ప్రభాతవార్త :

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలను గ్రామంలో పూర్తిస్థాయిలో విస్తరించాలని చందుర్తి వైద్యాధికారి మసూద్ అహ్మద్ అన్నారు. శుక్రవారం



చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య కార్యకర్తలు, సూపర్‌వైజర్లతో రివ్యూ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. గత రెండు నెలల నుండి చందుర్తి ప్రాథమిక ఆరోగ ్య కేంద్రం జిల్లాలోని రెండవ స్థానంలో నిలుస్తుందన్నారు. డిసెంబర్ ఆరవ తేదీ నుండి 19వ తేదీ వరకు కుష్టి వ్యాధిపై సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. టీబీ కార్యక్రమంలో భాగంగా టీబీ వ్యాధిగ్రస్తులకు సరియైన పోషకాహారం అందే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటివరకు 12 మంది టీబీ వ్యాధిగ్రస్తులకు పోషక ఆహార కిట్లను అందజేయడం జరిగిందన్నారు. ఇంకా ఎవరైనా టీబీ వ్యాధిగ్రస్తులు ఉంటే చందుర్తి ఆసుపత్రిని సందర్శించి తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలతో పాటు ఉచిత మందులు సరఫరా చేస్తూ మందులు భద్రపరచడానికి ఒక బ్యాగును కూడా అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 29న రాజన్న ఆలయ హుండీల లెక్కింపు

వేములవాడ, ప్రభాతవార్త :

ఈ నెల 29వ తేదీ మంగళవారం నాడు రాజన్న ఆలయ హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు స్వామివారికి సమర్పించిన వివిధ కానుకల హుండీల లెక్కింపు కార్యక్రమం ఆలయ ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో లెక్కింపు చేపడతారని తెలిపారు.

# పాడే మోసిన పాడి..... అంతిమ యాత్రలో గెల్లు

### -- మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

ఇల్లందకుంట మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు సరిగొమ్ముల పావణి మామ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సరిగొమ్ముల వెంకటేష్ తండ్రి సరిగొమ్ముల నారాయణ అనారోగ్యంతో మృతి చెందగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అంతిమ యాత్రలో పాల్గొని పాడే మోశారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కి సరిగొమ్ముల వెంకటేష్ ప్రధాన అనుచరుడు. ఆయన తండ్రి మృతి చెందాడని వార్త తెలుసుకున్న ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ఆయన స్వగ్రామం ఇల్లందకుంట మండలం బూజునూర్ గ్రామానికి చేరుకుని మృతి చెందిన నారాయణ పార్థీవ దేహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎంపిపి పావణి - వెంకటేష్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పై పడి బోరున విలపించారు. ఆయన వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. అలాగే టిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యాదవ్ మృతుని పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎంపిపి పావణి వెంకటేష్‌లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్‌లు అంతిమ యాత్రలో పాల్గొని దహన సంస్కారాలు పూర్తి అయ్యేవరకు ఉన్నారు. ఈ అంతిమ యాత్రలో జడ్పిటిసి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ గణపతి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, కేడిసిసి వైస్ చైర్మన్ పింగిళి రమేష్, సర్పంచుల ఫోరంఅధ్యక్షులు కలాల రాజిరెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు మోటపోతుల ఐలయ్య గౌడ్, జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారాయణ రావు, నాయకులు ఎక్కేటి సంజీవ రెడ్డి, దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్, కన్నూరు సత్తన్న, ఆలేటి శ్రీరామ్, సామల రాజారెడ్డి, దరుగుల రాకేష్, జమ్మికుంట రూరల్ సిఐ జువ్వాజీ సురేష్, ఇల్లందకుంట ఎస్ఐ తోట తిరుపతి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, సింగిల్ విండో అధ్యక్షులు, డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, ప్రజా సంక్షేమమే టిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

### -- శాయంపేటలో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సిఎం కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శుక్రవారం జమ్మికుంట మండలం శాయంపేట గ్రామంలో కేసీఆర్ ప్రజా ప్రభుత్వంలో



అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ గ్రామ ప్రజల సమస్యలు, ప్రజా సమస్యలు వింటూ అక్కడే ఉన్న సంబంధిత శాఖల అధికారులకు పరిష్కారం కోసం సూచిస్తూ ప్రతి అవ్వకు, అక్కకు, అన్నకు, తమ్ముళ్ళకు తన భరోసా కల్పించారు. శాయంపేట గ్రామంలో వారి సమస్యలను తన సమస్యలాగ భావించి పనిచేస్తున్న ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పనితీరుపై గ్రామస్థులు ఫిదా అయ్యారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బండి రాజేశ్వరి, ఎంపిడివో సతీష్ కుమార్, ఎంపిపి దొడ్డి మమత ప్రసాద్, జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, గ్రామ సర్పంచ్, ఎంపిటిసి పాలకవర్గ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీలపై, ఆడపిల్లలపై హింసాను వ్యతిరేకించాలి

### -- చైల్డ్‌లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ సంపత్

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

నవంబర్ 25న స్త్రీలపై, ఆడపిల్లలపై హింసా వ్యతిరేక రోజు సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ, ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళా



ప్రాంగణంలో అంగన్‌వాడీ టీచర్లకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో చైల్డ్‌లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ సంపత్ పాల్గొని మహిళా, పిల్లల హెల్ప్‌లైన్ నంబర్లు 181, 1098 గురించి, హెల్ప్ లైన్ నెంబర్లను ఏ విధంగా సంప్రదించాలి, ఎలా సమస్యను పరిష్కరిస్తారు అనే అంశాలపై అవగాహన కల్పించారు. స్త్రీలపై ఆడపిల్లలపై హింసాను వ్యతిరేకించే విధంగా చట్టాలపై ఉచిత సేవలపై అవగాహన ఉండి సమాజంలో అందరికి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వాల స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ బాలరాజ్, సురేష్, శ్రావ్య, సఖీ అడ్మిన్ లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో విద్యను అభ్యసించాలి

*మల్యాల, ప్రభాత వార్త:*

విద్యార్థులు క్రమశిక్షణతో కలిగిన పట్టుదలతో విద్యను అభ్యసించాలని




మల్యాల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మోతే శివరామకృష్ణ అన్నారు. శుక్రవారం మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ.... అన్ని అనర్థాలకు మూలమైన టీవి, సెల్‌ఫోన్ వినియోగాన్ని తగ్గించాలని, అధ్యాపకులు ఇచ్చిన సూచనలను సబ్జెక్ట్ వారీగా పట్టుదలతో చదివి ఉన్నత స్థానంలో ఉత్తీర్ణత సాధించాలన్నారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థుల కళాశాల హాజరు పట్ల శ్రద్ధ వహించి వారి కదిలికలపై, విద్యాభ్యాసం పట్ల పరిశీలన జరపాలన్నారు.

# కార్యకర్తలంతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### -- నేనే ఎమ్మెల్యే అభ్యర్థిని

### -- ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

*వీణవంక, ప్రభాత వార్త:*

రాబోయే ఎన్నికలకు టిఆర్ఎస్ కార్యకర్తలంతా పార్టీ బలోపేతంతో పాటు ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని, వచ్చే ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిని నేనే అని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వీణవంక మండల కేంద్రంలోని తన నివాసంలో మండల కేంద్రలోని తన



నివాసంలో మండలంలోని మామిడాలపల్లి, ఎలబాక, చల్లూరుతో పాటు 10 గ్రామాలకు మొదటి రోజు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ హాజరై మాట్లాడుతూ.... మన సిఎం కేసీఆర్ దేశంలో, ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలు అమలు చేసి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ సంక్షేమ పథకాలను గ్రామాల్లో గడపగడపకు తీసుకపోయే బాధ్యత నాయకులు, కార్యకర్తలదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్‌తో పాటు వివిధ గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కొండగట్టులో భక్తులను ఇబ్బంది పెడుతున్న హిజ్రాలకు పోలీసుల కౌన్సిలింగ్

*మల్యాల, ప్రభాత వార్త:*

పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తులను కొందరు హిజ్రాలు ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటనలపై భక్తులు చేసిన ఫిర్యాదులపై మల్యాల ఎస్ఐ చిరంజీవి స్పందించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన కొండగట్టులో పలువురు భక్తులను డబ్బులకు వేధిస్తూ భిక్షాటనకు పాల్పడుతున్న హిజ్రాలను పోలీస్ స్టేషన్‌కి పిలిపించి వారికి కౌన్సిలర్ నిర్వహించారు. కొండగట్టుకు వచ్చే భక్తులను ఎవరినైనా ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.



# గుల్లి విదిషారాణికి మార్కెట్ చైర్‌పర్సన్‌గా అవకాశం కల్పించాలని గెల్లు శ్రీనివాస్ యాదవ్‌కు వినతి పత్రం

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్‌గా ఎస్‌సి మహిళా రిజర్వేషన్ కాగా అహర్నిశలు పార్టీ కోసం పనిచేసిన తమకే అవకాశం కల్పించాలని టిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యాదవ్‌కు శుక్రవారం పార్టీ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. పార్టీ కోసం పనిచేసిన జమ్మికుంటలోని అంబేద్కర్ కాలనీకి చెందిన విదిషా రాణికి అవకాశం కల్పించాలని కోరగా గెల్లు శ్రీనివాస్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీపతి నరేష్, చిన్నాల శ్రీకాంత్, గుల్లి రమేష్, దేవినూరి వినయ్‌లు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్‌లో పలువురి చేరిక

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మెతుకు కోమల్ రెడ్డి, ఈదునూరి నవీన్‌లతో పాటు మరికొంత మంది శుక్రవారం టిఆర్ఎస్‌లో చేరేందుకు రాగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి తన నివాసంలో వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



## బంగారు తెలంగాణగా మార్చడమే కేసీఆర్ లక్ష్యం

### -బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు
### - 200 మంది టీఆర్ఎస్‌లో చేరిక

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

బంగారు తెంగాణగా మార్చడమే కేసీఆర్ లక్ష్యమని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. తలమడుగు మండలంలోని సాయిలింగి గ్రామానికి



చెందిన మాజీ సర్పంచ్ రామ్ కిషన్, అతని అనుచర దళం ఆయా పార్టీలకు చెందిన కార్యకర్తలు దాదాపుగా 200 మంది మండలంలోని పలు గ్రామాలకు చెందిన వారు కూడా బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు చేతుల మీదుగా కండువా కప్పుతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీలోకి ఎవరొచ్చిన స్వాగతి స్తామని, వారికి బాధలలో తోడునీడగా మేమందరం ఉంటామన్నారు. టీఆర్ఎస్ పార్టీలోకి చేరేవారు. కేసీఆర్ ఆలోచనలను ముందుకు తీసుకెళ్ల డానికి ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలకు అభిమానులై చాలా మంది పార్టీలో చేరుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ తోట వెంకటేష్, బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, టీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ చంటి, ఝరి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, అబ్దుల్లా ప్రకాష్, గంగాధర్ పల్లవి, సంతోష్, ప్రమోద్, శాస్త్రి వెంకట్‌రెడ్డి, పోచన్న, గజానంద్, వెంకట్‌రెడ్డి, ప్రశాంత్, మున్నా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్డు వాచ్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, సంక్షేమ పథకాలతో ప్రజలకు అండగా ఉన్న ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వమని మున్సిపల్ చైర్మన్



జోగు ప్రేమేందర్ అన్నారు. శుక్రవారం ఉదయం వార్డు వాచ్ కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ పట్టనంలోని కేఆర్‌కే కాలనీలో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ విస్తృతంగా పర్యటించారు. వార్డులో సమస్యలను తెలుసుకుంటూ కాలనీలో చేపట్టినటువంటి రోడ్డు మరమ్మతు పనులతో పాటు అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ చైర్మణ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జోగు రామన్న కృషితో కేఆర్‌కే కాలనీలో ఉన్నటువంటి నీటి, కరెంట్ సమస్యలను తొలగించడం జరిగింద న్నారు. కేఆర్‌కే కాలనీని అభివృద్ధి దిశగా పనులు జరుగుతున్నాయన్నారు. మరో 8కోట్లను కేఆర్‌కే కాలనీకి కేటాయించి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అజయ్, వార్డు కౌన్సిలర్ అంజుబాయి, మాజీ ఎంపీటీసీ సంతోష్, ఆశన్న, రాజు, దేవారెడ్డి, రేఖ, సురేఖ పాల్గొన్నారు.

## ఘనంగా విట్టల్ రుకుంబాయి సప్త

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

తలమడుగు మండలంలోని పల్సి(కె) గ్రామంలో వారం రోజుల పాటు



వితల రుకుంబాయి సప్త నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు జి. నగేష్, జిల్లా నాయకులు కనపర్తి చంద్రకాంత్, మాజీ జడ్పీటీసీ జక్కుల ప్రభాకర్, స్థానిక సర్పంచ్ పాయల్ బొండ్ల వెంకటస్వామి, దాంజీ పటేల్, గ్రామస్తులు పాల్గొ న్నారు. అనంతరం మండలంలోని కోసాయి గ్రామానికి చెందిన కడప జ్యోతి రామ్, మాతృమూర్తి గౌరుబాయి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఈవిషయం తెలియడంతో మాజీ ఎంపీ నగేష్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెస్రం సుభాష్, ఎంపీటీసీ హనుమంతు, బొండ్ల వెంకటస్వామి, దాంజి పటేల్, పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక ఆత్మజ్ఞానంతోనే ఆనందమయ జీవితం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ఆధ్యాత్మిక ఆత్మజ్ఞానంతోనే ఆనందమమైన జీవితం గడపాలని సీనియర్ పిరమిడ్ మాస్టర్ మహేందర్ యాదవ్ కోరారు. మండల కేంద్రంలోని శ్రీ పూలాజీ బాబా ధ్యాన మందిరంలో నిర్వహించిన ఆధ్యాత్మిక ఆత్మజ్ఞాన



కార్యక్రమంలో మహేందర్ యాదవ్ మాట్లాడారు. డిసెంబర్ 21 నుంచి 31 వరకు హైదరాబాద్‌లో పత్రీజి శక్తి స్థల్ నిర్వహించే ధ్యాన మహాయాగంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మహా ధ్యాన యాగం పోస్టర్లను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో పిరమిడ్ మాస్టర్ వెంకట్, ధ్యాన మందిర అధ్యక్షులు కె. సురేష్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నీలగిరి అశోక్, కార్యవర్గ సభ్యులు కె. సునీతారెడ్డి, ఇమ్రా, మీనాక్షి, భోజమ్మ, రాకేష్, కేశవ్, నారాయణ, ప్రేమేందర్, అరవింద్, భూమయ్య, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

సిరికొండ, ప్రభాతవార్త:

ఈనెల 26న భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని సోన్‌పల్లి గ్రామంలో 24 హావర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో తిరుమల ఆస్పత్రి సహకారంతో నిర్వహించనున్నా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆ సంస్థ వ్యవస్థాపకులు గాయక్వాడ్ విశ్వబోధి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సిరికొండ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈసందర్భంగా పరీక్షించి ఉచిత కళ్ల అద్దాలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

## రోడ్డు కావాలని రైతుల వినతి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

తలమడుగు మండలంలోని సాయిలింగి గ్రామంలో టీఆర్ఎస్ పార్టీలోకి పలువురు చేరిక కార్యక్రమంలో భాగంగా బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు గ్రామ రైతులు మర్యాదపూర్వకంగా కలిశారు. లింగి నుంచి సొనాపూర్ వరకు రోడ్డు సరిగ్గా లేదని రోడ్డును త్వరగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలో ఆ రోడ్డును కూడా చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో రైతులు శశికాంత్ క్రాంతికుమార్, చిన్న పొచ్చన్న, నడిపి పొచ్చన్న, రైతులు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ వార్త

## పాఠశాలను సందర్శించిన డీఈవో

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని లక్ష్మీపూర్, దీపాయిగూడ ఉన్నత పాఠశాలలను జిల్లా విద్యాధికారి ప్రణిత సందర్శి ంచారు. అనంతరం ఉన్నత పాఠశాల లక్ష్మీపూర్ విద్యార్థులకు స్టేట్ లెవల్ ఫోక్ డాన్స్ కంపిటేషన్‌లో పాల్గొన్న పార్టిసిపేషన్ సర్టిఫికెట్‌లను అందజే శారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరి యల్ అధికారులు కంటే నర్సయ్య, సుజాత్‌ఖాన్, జిల్లా విద్యాధికారి సీసీ రాజేశ్వర్, ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు కుర్ర రమేశ్, వెంకటరమణ పాల్గొన్నారు.

## ఒప్పంద ప్రాతిపదికన దరఖాస్తు ఆహ్వానం

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

కుమ్రం భీం ఆసిఫాబాద్‌లో నేషనల్ హెల్త్ మిషన్ కింద కాంట్రాక్టు/ఒప్పంద ప్రాతిపదికను పలు పోస్టుల నియామకానికి అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు డీఎంహెచ్ఓ ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టులకు సంబంధించి ఫార్మట్, మార్గదర్శ కాలను జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అదికారి వెబ్‌సైట్‌లో పొందపర్చబడ్డాయని తెలిపారు. ఈ ఫారాలను పూర్తిచేసి స్వయంగా గాని, రిజిస్ట్రర్ పోస్టు ద్వారా కాని సర్టిఫికెట్ల జిరాక్స్ కాపిలతో కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. దరఖాస్తులను ఈనెల 26 నుండి డిసెంబర్ 3వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అన్ని పని దినాల్లో స్వీకరించబడతాయని అన్నారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కళాశాలలో ఓటరు నమోదుపై అవగాహన సదస్సు

సిర్పూర్(టి) ,ప్రభాతవార్త :

సిర్పూర్(టి) మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటరు నమోదుపై సిర్పూర్(టి) తహసీల్దార్ జమీర్ అవగాహన సదస్సు




నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ 18 సం వత్సరాలు నిండిన ప్రతీ ఒక్క విద్యార్థి ఓటరు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపల్ అతియాఖానం, ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీర్ భూపల్లి తిరుపతి, అధ్యాపకులు యాకూబ్ పాషా, రాజు, మురళి, నజీర్, సౌక్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## సదరం క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

ఐటీడీఏ ఆధ్వర్యంలో డిసెంబర్ 3న నిర్వహించే మెగా సదరం క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు పీఓ వరుణ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రితో పాటు ఉట్నూర్‌లోని సీహెచ్‌సి ఆసుపత్రిలో ఈ సదరం క్యాంపులను నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన దివ్యాంగులు సమీప మీసేవా కేంద్రాల్లో ఈనెల 28 నుండి డిసెంబర్ 3 వరకు స్లాట్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. ఈ క్యాంపుకు హాజరయ్యే వారు దివ్యాంగ అర్హత పత్రాలతో పాటు స్లాట్ బుకింగ్ పత్రాలను తమ వెంట తీసుకుని రావాలని పేర్కొన్నారు.

## ఎంపీపీఎస్ చింతగూడ పాఠశాల విద్యార్థులకు అల్పాహారం పంపిణి

**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :**
కాగజ్‌నగర్ మండలంలోని మండల పరిషత్ పాఠశాల చింతగూడలో విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. కోయవాగు గ్రామానికి చెందిన మెకార్తి విజయ్ కుమార్ లాస్య దంపతుల కూతురు మని వేదాన్ని పుట్టిన రోజు సందర్భంగా పాఠశాలలో కేక్‌కట్‌చ చేశారు. విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం, స్వీట్లు అందజేశారు. ప్రతీ నెల 25వ తేదీన ఒక్క రోజు విద్యార్థులకు అల్పాహారం అందిస్తామని విజయ్‌కుమార్ లాస్యలు తెలిపారు. దీంతో సత్యసాయి ట్రస్టు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం సంతోషం వ్యక్తం చేశారు. సత్యసాయి ఈ కార్యక్రమంలో చింతగూడ సర్పంచ్ ఆత్రం సంజీవ్, సత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు సభ్యులు మల్లేశం, మురళీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు తలండి లక్ష్మణ్, నాగమణి, భాగ్య, లక్ష్మీ, స్రవంతి, కవిత, ఎస్ఎంసి చైర్మన్ సొనెలె రవీందర్, వాసుదేవ్, కుటుంబ సభ్యులు మణి వైష్ణవి, రాజేష్‌కుమార్, గ్రామస్థులు రవీందర్, అక్షయ్, దేవ, రమేష్, వినయ్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు



## జీవో నెం.317ను రద్దుచేయాలి

**... ఆదివాసి టీచర్స్అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తలండి లక్ష్మణ్**

**సిర్పూర్(టి),ప్రభాతవార్త :**
జీవో నెం.317ను రద్దుచేసి ఉపాధ్యాయుల స్థానికత ఆధారంగా బదిలీలు, ప్రమోషన్‌లు చేపట్టాలని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తలండి లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం సిర్పూర్ (టి)లోని ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలికలు)లో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏటీఏ జిల్లా అధ్యక్షుడు తలండి లక్ష్మణ్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.3ను చట్టం చేయాలన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో , కేజీబివిలలో పనిచేస్తున్న సీఆర్‌టి, పిజి సీఆర్‌టిలకు సమాన పనికి సమాన వేతనం కల్పించి అందరికి ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి అసోసియేషన్ జిల్లా నాయకులు కొర్వెత నారాయణ, పద్మజ, జమున, నాగమణి పాల్గొన్నారు.



## ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు మంచి లబ్ది

**... జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎంఎ నదీం**

**జైనూర్,ప్రభాతవార్త :**
రైతులు ఆయిల్ ఫామ్ సాగుపైన దృష్టిసారించాలని, దీంతో మంచి లబ్ది పొందవచ్చని ఉద్యాన శాఖ అధికారి ఎంఎ నదీం అన్నారు. శుక్రవారం మండలంలోని మార్లవాయి గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై రాయితీ కల్పిస్తుందన్నారు. ఒక ఎకరానికి 57 మొక్కలు సాగు చేయవచ్చని అన్నారు. ఒక్కో మొక్కకు 193 రూపాయలు ఖరీదు కాగా రైతు కేవలం మొక్కకు 20 రూపాయల చొప్పున చెల్లించాలని, మిగితా డబ్బులు ప్రభుత్వం భరిస్తుందన్నారు. బిందు సేద్యంపై ఎస్సీ,ఎస్టీ రైతులకు ప్రభుత్వం 100 శాతం రాయితీ కల్పిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వర్‌రావు, ఆదర్శ రైతు బాలాజీ, ఏఈఓ సంకీర్తన, రైతులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**చింతలమానేపల్లి,ప్రభాతవార్త :**
వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. మండల కేంద్రంతో పాటు రవీంద్రనగర్-1లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు సిద్దిక్, మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, వైస్ చైర్మన్ డోకె రాజన్న, ఎంపిపి డుబ్బుల నానయ్య,జడ్పిటిసి డుబ్బుల శ్రీదేవి, డీసిఎంఎస్ చైర్మన్ కొమురం మాంతయ్య, కోఆప్షన్ మెంబర్ నాజీం హుస్సేన్,పీఏసీఎస్ వైస్ చైర్మన్ టొంబిరె మారుతి,వైస్ ఎంపిపి మనోజిత్ మండల్, సెక్షన్ ఇంచార్జి అమిర్ హుస్సేన్, సీఈఓ రాజేష్, ఏఈఓలు రాజేశ్వర్, స్వేత,ఆయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, పాల్గొన్నారు



## టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**
జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు టీడబ్ల్యూజేఎఫ్ ఎంతగానో కృషిచేస్తుందని ఆ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహేష్, రాజశేఖర్‌లు పాల్గొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో స్థానిక జడ్పివైస్‌చైర్‌పర్సన్ కోవలక్ష్మి నివాసంలో టీడ బ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ద్వితీయ మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఈనెల 27న హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లి ఆర్టీసి కళా భవన్‌లో జరిగే టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభల భాగంగా జర్నలిస్టు లసమస్యలపై తీర్మానాలు చేయడంతో పాటు రాష్ట్ర నూతన కమిటిని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు జిల్లా నుండి జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ, రాష్ట్ర నాయకులు సురేందర్, సతీష్, ఉన్నారు .



# కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## పేదలకు వరం కళ్యాణలక్ష్మి పథకం

**చింతలమానేపల్లి,ప్రభాతవార్త :**
పేదలకు కళ్యాణలక్ష్మి పథకం వరమని జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో



శుక్రవారం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి లబ్దిదారులకు 73 చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు సిద్దిక్, మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, వైస్ చైర్మన్ డోకె రాజన్న, ఎంపిపి డుబ్బుల నానయ్య, జడ్పిటిసి డుబ్బుల శ్రీదేవి,తహసీల్దార్ మస్కూర్ అలి, డీసిఎంఎస్ చైర్మన్ కొమురం మాంతయ్య, కోఆప్షన్ మెంబర్ నాజీం హుస్సేన్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ టొంబిరె మారుతి, వైస్ ఎంపిపి మనోజిత్ మండల్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

**చింతలమానేపల్లి,ప్రభాతవార్త :**
చింతలమానేపల్లి మండలంలోని కర్జెల్లి గ్రామానికి చెందిన రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు భీంకరి నారాయణకు శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. మండల కేంద్రంలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమంలో పాల్గొని స్వగ్రామం కర్జెల్లికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో బైక్‌పై నుండి ఒక్కసారిగా అదుపు తప్పి కింద పడి పోవడంతో స్థానికులు గమనించి ప్రథమ చికిత్స కోసం రవీంద్రనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు కాగజ్‌నగర్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.



## పోడుభూముల గ్రామసభ

**దహెగాం,ప్రభాతవార్త :**
దహెగాం మండల ఐనం గ్రామ పంచాయతీ పరిధిలోని పోలంపల్లి గ్రామంలో శుక్రవారం పోడు భూముల గ్రామసభ నిర్వహించారు. గతంలో దరఖాస్తు చేసుకున్న అర్జీదారుల ఫారంలను సంబంధిత అధికారులు పరిశీలించారు. ఫారాలకు అవసరమైన జిరాక్స్‌లను అధికారులకు ఇచ్చారు. ఈ కార్యక్రంలో ఐనం సర్పంచ్ జయందర్, ఎంపిటిసి శంకర్,పంచాయతీ కార్యదర్శులు రాజేష్, రోహిదాస్,ఎఫ్ఆర్‌సి కమిటి సభ్యులు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా రాజరాజేశ్వర ఆలయ వారోత్సవము

పెంబి,ప్రభాతవార్త :



అధ్యాత్మికతతోనే మానసిక ఉల్లాం అని ఖానాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ పుప్పాల శంకర్ అన్నారు. పెంబి మండలంలోని అంకెన గ్రామంలో రాజ రాజేశ్వర ఆలయ వారోత్సవ వేడుకలను కన్నుల విందుగా నిర్వహించారు. లింబా మహాజరై బోగ్ బండారు నిర్వహించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రజలకు ప్రవచనాలు చేశారు. అందరూ అధ్యాత్మిక మార్గంలో నడవడం వల్ల చెడు వ్యవసాలకు దూరంగా ఉంటారని వారు అన్నారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు భజన కార్యక్రమం నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్పన సురేష్, జడ్పీటిసి జానూ బాయి, తెరాస మండల అధ్యక్షులు సల్ల నరేందర్ బలిరామ్ నాయక్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్‌పై అవగాహన కల్పించిన ఏవో ప్రవీణ్‌కుమార్

లక్ష్మణచందా,ప్రభాతవార్త :



మండలంలోని తిరుపల్లి గ్రామంలో శుక్రవారం పంచాయతీ నందు ఆయిల్‌ఫాంపై గ్రామసభ నిర్వహించి అవగాన కల్పించారు. ఏఓ ప్రవీణ్‌కుమార్ ఆయిల్ ఫాం సాగు చేస్తున్న సర్పంచ్ కృష్ణారెడ్డి తోటలో వెళ్లి ఆయిల్ ఫాం చెట్లని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణారెడ్డి, ఏఈఓ ఉమా మహేశ్వరి, ఉప సర్పంచ్ లింగన్న, పంచాయతీ సెక్రటరి వీణ, రైతులు పాల్గొన్నారు.

## ఈనెల 28న మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాక

### - హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన బిజెపి నేతలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ 5వ విడత ప్రజాసంగ్రామ యాత్ర ఈనెల 28న భైంసా నుంచి ప్రారంభం కానుంది. ఈ యాత్ర సందర్భంగా భైంసాలో బహిరంగ సభ ఏర్పాటు చేయగా, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. శుక్రవారం ఎంపిడివో కార్యాలయం సమీపంలో జిల్లా అధ్యక్షురాలు రమాదేవి నేతృత్వంలోని బిజెపి ప్రతినిధులు హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. బహిరంగ సభతో పాటు పాదయాత్రలో కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, జిల్లా ప్రతినిధులు అల్లాపూర్ శ్రీనివాస్, నారాయణరెడ్డి, ఓం ప్రకాష్ లడ్డా, గోవఅల్ సార్డ, రవిపాండే, భోజారెడ్డి, కౌన్సిలర్లు గౌతం షిండే, రాజేశ్వర్, పోశెట్టి, బిజెపి పట్టణ అధ్యక్షులు మల్లేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బాసర ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల ధర్నా

### విద్యాబోధనకై ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్

బాసర,ప్రభాతవార్త :



విద్యా సంవత్సరం ఆరంభం నుండి ఉపాధ్యాయులు లేకపోవటం వలన సరైన విద్యాబోధన అందడం లేదని బాసర ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు తరగతులు బహిష్కరించి ధర్నా చేశారు. తెలుగు, సాంఘీక శాస్త్రం ఉపాధ్యాయులను నియమించినా వారి వ్యక్తిగత కారణాల వల్ల వారు విధులకు హాజరుకాలేదు అని ఆసక్తి ఉన్న ఉపాధ్యాయులను నియమించాలని జిల్లా విద్యాధికారికి సెప్టెంబర్ నెలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లిఖిత పూర్వకంగా తెలిపారు. తెలుగు, హింది,సోషల్ విషయాల ఉపాధ్యాయులను సర్దుబాటు చేయమని కోరారు. విద్యా సంవత్సరం ప్రారంభం అయి 6 నెలలు గడుస్తున్న సంబంధిత ఉపాధ్యాయులు రాకపోవడం వలన విద్యార్థులు ధర్నా చేసి ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని కోరారు.

## అసత్య ప్రచారాన్ని నమ్మకండి

### డైరెక్టర్ ప్రొఫెసర్ సతీష్‌కుమార్

బాసర,ప్రభాతవార్త :

ప్రసార మాధ్యమాలలో వస్తున్న వార్తల్లో నిజం లేదని తమ విద్యార్థులు వేధింపులకు గురి కాలేదని ఇలాంటి విషయాలను తీవ్రంగా ఆఖండిస్తున్నామని, అపోహలు సృష్టించి బాసర ట్రిపుల్‌ఐటీ ప్రతిష్టను దిగజార్చవద్దని డైరెక్టర్ ప్రొఫెసర్ సతీష్‌కుమార్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ నియమ నిబంధన ప్రకారం ఒకరిద్దరు తమ విధులను సక్రమంగా నిర్వహించడం లేదని, అధికారుల దృష్టికి రావడంతో దానిపై విచారణ జరిపేందుకు ఏక సభ్య కమిటి నియమించామన్నారు ఈ కమిటి సమగ్ర విచారణ జరిపి వారం రోజుల్లో నివేదిక అందజేస్తుందని, ఆ నివేదిక ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని అన్నారు

## బాలికల శక్తి సంగమంలో పాల్గొన్న శిశుమందిర్ విద్యార్థులు

ముథోల్,ప్రభాతవార్త :



శ్రీసరస్వతి విద్యాపీఠం స్వర్ణ జయంతి ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లోని కన్హ శాంతి భవనంలో మూడు రోజుల పాటు నిర్వమిస్తున్న బాలికా శక్తి సంగమం శిబిరానికి ముథోల్‌లోని శ్రీ సరస్వతి శిశు మందిరం ఉన్నత పాఠశాల విద్యార్థినులు తరలివెళ్లారు. ఈ శిబిరంలో భారతీయం సత్యవాణి బాలికా శక్తి గురించి వివరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడిన మాటలకు కన్హ శాంతివనం ప్రకృతి అందాలకు విద్యార్థులందరూ మంత్ర ముగ్ధులైనారు. ఈ సందర్భంగా ఆనందాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థుల వెంట ప్రధానోచార్యులు సారధి రాజు ఆచార్యులు సర్వతి, సంగీత పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మహేశ్వర్‌రెడ్డి పరామర్శ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో ఇటీవల క్యాన్సర్‌తో మరణించిన బెజ్జవార్ హరిత, అనారోగ్యంతో మరణించిన నర్సయ్య, సాయన్న, అబ్దుల్ ఖమర్ కుటుంబాలను, కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మోహన్ అనే యువకున్ని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే, ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటి చైర్మెన్ మహేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంద్రకరణ్‌రెడ్డి, తక్కల రమణరెడ్డి, మోహన్ రెడ్డి, లక్ష్మణ్, మోహన్‌రావు, దత్తురాం, గంగారాం ఉన్నారు.



# నిర్మల్ వార్త

## షీటీం సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### భట్టుపల్లి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :




మహిళల భద్రతకే షీటీం పనిచేస్తుందని, షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని షీటీంపై షీటీం ఏఆర్ ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జడ్పిఎస్ఎస్ భట్టుపల్లి పాఠశాలలో విద్యార్థులకు షీటీం సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమ్రం భీం జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పి (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం కాగజ్‌నగర్ మండలంలోని జడ్పిఎస్ఎస్ భట్టుపల్లి పాఠశాలలో విద్యార్థులకు షీటీం సేవలపై అవగాహన సదస్సు నిర్వహించామని తెలిపారు. మహిళల భద్రతకే షీటీం ఏర్పాటు చేయడం జరిగిందని షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. షీటీం క్యూర్‌కోడ్, ఫోన్ హరాస్మెంట్, సైబర్ నేరాలు, బాల్య వివాహాలను అరికట్టడం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఈవిటీజింగ్‌కు పాల్పడే తమకు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. విద్యార్థులు, మహిళలు అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని షీటీం నెం. 9346987215 కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం కానిస్టేబుల్‌లు సునిత, రమా పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో రైల్వే మేనేజర్‌కు వినతి

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



ప్రయాణికుల సమస్యలపై శుక్రవారం తెలంగాణ జాగృతి కుమ్రం భీం జిల్లా అధ్యక్షులు పర్ష చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ మాస్టర్ శివరావు ద్వారా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ వినతిపత్రాన్ని జనరల్ మేనేజర్‌కు పంపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా కన్వీనర్ జంగం లక్ష్మయ్య, ముఖ్య సలహాదారు బట్టు మల్లేశం, సిర్పూర్ నియోకజవర్గ కన్వీనర్ డోకి దామోదర్, కాగజ్‌నగర్ మండల కన్వీనర్ ఎస్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. ఈ వినతిపత్రాన్ని రైల్వే జీఎంకు పంపిస్తాని రైల్వే స్టేషన్ మాస్టర్ శివరావు తెలిపినట్లు వారు తెలిపారు.

## సైన్స్‌ఫేయిర్‌ను పరిశీలించిన రాష్ట్ర పరిశీలకులు

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



నిర్మల్ పట్టణంలోని సేయింట్ థామస్ హైస్కూల్‌లో జరుగుతున్న జిల్లాస్థాయి ఇన్స్పైర్ సైన్స్ ఫేయిర్ పోటీలను రాష్ట్ర పరిశీలకులు జగదీశ్వర్‌రెడ్డి శుక్రవారం డిఈఓ రవీందర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. వివిధ ఎగ్జిబిట్లను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి వినోద్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కళోత్సవాలలో విద్యార్థుల సందడి

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని సేయింట్ థామస్ హైస్కూల్‌లో ఏర్పాటుచేసినటువంటి వైజ్ఞానికమేళ ప్రదర్శన, కళోత్సవం కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు సొసైటీల విద్యార్థులు తమ ప్రదర్శనలతో ఆకట్టుకుంటున్నారు. ఆటపాటలతో సందడి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డితో పాటు సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## విద్యార్థులకు రాగి జావ అందజేత

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని గంభీర్‌పూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు సహాయంతో విద్యార్థులకు రాగి జావను ఎంపీపీ జవ్వాజి రేవతిగణేష్, సర్పంచ్ పోతు సింధూజశేఖర్, ప్రధానోపాధ్యాయులు వితలవారిలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుండి విద్యార్థులకు ప్రతిరోజు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**రాయికల్‌లో...**

రాయికల్ : మండలంలోని అయోధ్య ప్రాథమికోన్నత పాఠశాలలో శ్రీసత్యసాయి అన్నపూర్ణట్రస్ట్ ఆధ్వర్యంలో రాగిజావ, బెల్లంను శుక్రవారం పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థులకు రాగి జావ అందజేయనున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు ఊటూరి శ్రీకాంత్, రాజశేఖర్‌లు తెలిపారు.

## షుగర్,బిపి రోగులకు మందుల కిట్స్ పంపిణీ

వెల్గటూర్,ప్రభాతవార్త :

అసంక్రమిక వ్యాధులు మధుమేహం,అధిక రక్తపోటు నివారణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రోగులకు ఉచిత మందుల పంపిణీలో భాగంగా జగిత్యాల జిల్లా వెల్గటూర్(ఎండపల్లి) మండలం గొడిసెలపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో మెతుకు స్వరూప-స్వామి శుక్రవారం షుగర్,బిపి రోగులకు మందుల కిట్లు (ఎన్సి డి)పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వినోదదేవి,వార్డు సభ్యులు అల్క సుందర్,సొసైటీ సభ్యులు రాజేందర్‌రెడ్డి,దొంత రాజయ్య,మహేందర్,గ్రామ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణచాందలో దివ్యాంగులకు బస్‌పాస్ మేళా

లక్ష్మణచాంద, ప్రభాతవార్త :



దివ్యాంగులకు శనివారం రోజున ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బస్‌పాస్ మేళాను నిర్వహిస్తున్నామని డిపో మేనేజర్ సాయన్న తెలిపారు. లక్ష్మణచాంద మండల కేంద్రంలో అర్హులైన దివ్యాంగులకు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులలో ప్రయాణంలో 50 శాతం రాయితీతో కూడిన బస్‌పాస్‌లు ఇస్తున్నట్లు డిపో మేనేజర్ సాయన్న తెలిపారు. దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ ఒరిజినల్, జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్, ఒక పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటో, 50 రూపాయలు తీసుకుని మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి వస్తే కార్డులు జారీ చేస్తామని ఆయన పేర్కొన్నారు. లక్ష్మణచాంద మండలంలోని గ్రామాల దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని ఆయన కోరారు.

## నేషనల్ బాలల సైన్స్‌కు నవజ్యోతి స్కూల్ విద్యార్థులు ఎంపిక

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి విద్యావ వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో నిర్వహించే 30వ నేషనల్ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు పట్టణంలోని నవజ్యోతి హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ఆయేశాగుల్, జాహ్నవిలు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సుకుమార్ తెలిపారు. అలాగే స్థానిక కేరళ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు పర్యావరణంపై హాని కలిగించే కారకాలు అనే ప్రదర్శనలో జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించారు. పోటీలకు ఎంపికైన విద్యార్థును జిల్లా సైన్స్ అధికారి బాజాజి శ్రీనివాస్, స్కూల్ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ ఎంఏ.బారీ, ఎంఏ.హాది తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికకావడం పట్ల విద్యార్థులను అభినందించి, జాతీయ స్థాయిలో పోటీలకు ఎంపిక కావాలని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## లంబడి తండా ప్రాథమిక పాఠశాల నూతన భవనం మంజూరు చేయాలి

బెల్లంపల్లి, ప్రభాతవార్త :



లంబడి తండా గ్రామ పంచాయితీ పరిధిలోని ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని మంజూరు చేయాలని శుక్రవారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ శ్యామలాదేవికి వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా సామా జిక కార్యకర్త, మేము సైతం ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్‌మెంట్ యూత్ వెల్ఫేర్ వ్యవస్థాపకులు, ప్రధాన కార్యదర్శి రంగ ప్రశాంత్ మాట్లాడుతూ... లంబాడీతాండ గ్రామ పంచాయితీలని ప్రాథమిక పాఠశాల శిథిలావ్యవస్థలో ఉండటంవల్ల గత ఆరు నెలలుగా అద్దె భవనంలో 40 మంది విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో విద్యను అభ్యసిస్తున్నారని, గతంలో విద్యాశాఖ మంత్రికి, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళిన సమస్య పరిష్కారం కావడం లేదని, రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి లేదా నియోజకవర్గ నిధుల నుండి పక్కా పాఠశాల భవనాలు నిర్మించాలని కోరారు. సమస్య పరిష్కారం కాని యెడల భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి శాంతియుతంగా ఆందోళనా కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడీ తాండ గ్రామస్థులు, యువత సురాజ్, ఎన్. అజయ్, వై.రాజు, వై.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణచాందలో దివ్యాంగులకు బస్‌పాస్ మేళా

లక్ష్మణచాంద, ప్రభాతవార్త :

దివ్యాంగులకు శనివారం రోజున ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బస్‌పాస్ మేళాను నిర్వహిస్తున్నామని డిపో మేనేజర్ సాయన్న తెలిపారు. లక్ష్మణచాంద మండల కేంద్రంలో అర్హులైన దివ్యాంగులకు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులలో ప్రయాణంలో 50 శాతం రాయితీతో కూడిన బస్‌పాస్‌లు ఇస్తున్నట్లు డిపో మేనేజర్ సాయన్న తెలిపారు. దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ ఒరిజినల్, జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్, ఒక పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటో, 50 రూపాయలు తీసుకుని మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి వస్తే కార్డులు జారీ చేస్తామని ఆయన పేర్కొన్నారు. లక్ష్మణచాంద మండలంలోని గ్రామాల దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని ఆయన కోరారు.

## 16వ సారి భరత్ రక్తదానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రవీణ్ నర్సింగ్ హోంలో అయిలాపూర్ గ్రామానికి చెందిన రూపేష్ అనే వ్యక్తి రక్తకణాలు తగ్గి చేరాడు. ఆయనను పరీక్షించిన వైద్యులు ఓ-పాజిటివ్ రక్తం అవసరమని తెలుపగా స్పందించిన సేవాదళ్ సభ్యు భరత్ 16వ సారి రక్తదానం చేసి ఆదుకున్నాడు. రక్తదానం చేసిన భరత్ ఆస్పత్రి వైద్యులు, రోగిబంధువులు, సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజులు అభినందించారు.

## గుండెపోటుతో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మృతి

కోరుట్ల, ప్రభాతవార్త

మహదేవ్‌పూర్‌లో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న కోరుట్ల పట్టణానికి చెందిన వాసాల సాయిప్రసాద్ (41) గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారి స్నేహితుల ప్రకారం సాయిప్రసాద్



తిరుమల దర్శనానికి వెళ్లగా, మెట్ల మార్గంలో కాలినడకన వెళ్తుండగా గుండెపోటు రావడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య త్రివేణితో పాటూ కూతురు శరధ్విత, కుమారుడు మోక్షజ్ఞసాయిలున్నారు. దర్శనానికి వెళ్లిన సాయిప్రసాద్ మృతి చెందడంతో కుటుంబ సభ్యులతో పాటూ స్నేహితులు, ఫారెస్ట్ అధికారులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

## బెల్లంపల్లిలో రెండవ రోజు కొనసాగిన వైజ్ఞానిక ప్రదర్శనలు

బెల్లంపల్లి, ప్రభాతవార్త :



బెల్లంపల్లిలో రెండో రోజు కొనసాగుతున్న వైజ్ఞానిక మేళలోని ప్రదర్శనను చూడడానికి కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి శాస్త్రవేత్తల బృందం ప్రత్యేకంగా సందర్శించారు. రాజేశ్వర్ నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శిస్తున్న సైన్స్ అండ్ టెక్నాలజీ, నిత్యజీవితంలో గణితం, సేఫ్టీ అండ్ సెక్యూరిటీ విభాగాల్లోని పలుప్రదర్శనలు వాటి ప్రత్యేకతలను విద్యార్థులను అడిగి తెలుసుకొని అభినందించారు. సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికి తీయడానికి ఎంతో వినూత్నమైన కార్యక్రమాలను నిర్వహిస్తుందని సంక్షేమ గురుకులాల జాయింట్ సెక్రటరీ ఆర్. అనంతలక్ష్మి అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి బాలికల గురుకులంలో జరుగుతున్న జోనల్ స్థాయి సైన్స్ ఫెయిర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆర్‌సిఓ మరియు స్థానిక ప్రిన్సిపల్‌కు ప్రత్యేక సూచనలు చేశారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపించాలని ఆమె సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భోజన వసతి కల్పించినట్లు ఆర్‌సిఓ స్వరూపరాణి వివరించారు. జాయింట్ సెక్రటరీ ఉపాధ్యాయులను, ప్రిన్సిపాల్స్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

# మహిళలపై జరుగుతున్న హింస నిర్మూలనకు కలిసికట్టుగా ముందుకు రావాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**




**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సమాజంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న హింస నిర్మూలనకు సమాజంలోని ప్రతీ ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు వచ్చి తమవంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. శుక్రవారం స్త్రీపై హింస వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని, నివారణకుసంబంధించిన పలు పోస్టర్లను జిల్లా కలెక్టర్ తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరం యునైట్ యాక్టివిజం టు ఎండ్ వైలెన్స్ అగేనస్ట్ విమెన్ అండ్ గర్ల్స్ అనే కాన్సెప్ట్‌తో కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. సమాజంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న హింస నిర్మూలనకు మనమంతా కలిసి కట్టుగా ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం స్త్రీ హక్కుల పరిరక్షణ, స్త్రీ హింతా వ్యతిరేక దినోత్సవం పోస్టర్‌ను ఆవిష్కరించారు. మహిళలపై జరుగుతున్న హింసా నిర్మూలన కోసం చేపట్టే సంతకాల సేకరణలో కలెక్టర్ పాల్గొని సంతకం చేశారు. రాష్ట్రంలో మహిళలకు 24గంటల ఉచితం ఫోన్ ద్వారా సలహాలను, సహాయాన్ని అందించేందుకు మహిళా హెల్ప్ లైన్ 181 ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి సిడిపివో కవిత, జిల్లా సంక్షేమా శాఖ కార్యాలయ సిబ్బంది, సఖి సిబ్బంది, సంబంధిత అధికారులున్నారు.

# జర్నలిస్టులను తిట్టినా, బెదిరించినా 50 వేల జరిమానా, 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

**- సుప్రీం తీర్పుకు హర్షించిన గొల్లపల్లి మండల జర్నలిస్టులు**



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** దేశంలోని వర్కింగ్ జర్నలిస్టులు,పాత్రికేయులను బెదిరించినా,తిట్టినా,లేదా కొట్టినా 50 వేలు జరిమానా లేదా 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్షకు అర్హులవుతారని దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చినందుకు గొల్లపల్లి మండల జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు గురువారం ఓ కేసు విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.ఈ తీర్పుతో పలువురు జర్నలిస్టులు తమ వృత్తి పరంగా ఎలాంటి భయాందోళనలకు గురి కాకుండా నిర్భయంగా ప్రజలకు వాస్తవ సమాచారం అందించే అవకాశం ఉంటుందని పలు జర్నలిస్టు సంఘాల నేతలు,సీనియర్ జర్నలిస్టులు తీర్పును ఆహ్వానిస్తున్నారు.అలాగే రాజకీయ నాయకుల నుంచి ఒకింత రక్షణ ఉంటుందని సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**

ఓటర్ జాబిత ప్రత్యేక సవరణ 2023 లో భాగంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు పైన తెలుపబడిన తేదిలలో ఓటరుగా నవోదు చేసుకోవాలన్నారు. ప్రతి బూత్ స్థాయి అధికారి సంబందిత పోలింగ్ కేంద్రంల్లో అందుబాటులో వుండాలని ఆదేశించారు. జనవరి 1, 2023 నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండే ప్రతి యువతి, యువకులని గుర్తించి గరుడ యాప్ లేదా ఫారమ్ 6 ద్వారా ఓటరుగా బిఎల్‌ఓలు నవోదు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ట్రాన్స్‌జెండర్స్‌ను గుర్తించి వారిని కూడా ఓటరు జాబితాలో చేర్చాలన్నారు. ఓటరు జాబితాల్లో ప్రముఖుల పేర్లు తప్పిపోకుండా చూసు కోవాలన్నారు. ప్రతి సూపర్‌వైజర్, ఈఆర్ఓ వారి పరిధిలో వున్న పది శాతం పోలింగ్ కేంద్రాలను సందర్శించి అన్ని అంశాలను పరిశీలించినా అనంతరం జిల్లా ఎన్నికల అధికారికి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.



# మహిలళపై జరిగే దాడులు అరికట్టాలి

**- అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్**




**కరీంనగర్ ప్రతినిధి,ప్రభాతవార్త:** సమాజంలో మహిళలపై దాడులు, నేరాలు జరగకుండా అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాధ్యత వహించలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళలపై హింస నిర్ములన దినోత్సంవ సంధర్భంగా నిర్వాహించిన మహిళ చట్టలాపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. బాలికలు, మహిళలపై జరుగుతున్న హింస నిర్ములనపై ప్రజల్లో అవగాహన పెరిగినప్పటికి నేరా నిష్పత్తి మాత్రం తగ్గలేదని తెలిపారు.మహిళలపై హింస నిర్ములనకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. న్యాయ, రక్షణ శాఖ సహకారంతో గృహహింస చట్టన్ని విజయవంతంగా అమలు చేయలని జిల్లా సంక్షేమ అధికారికి సూచించారు. బాలికలతో పాటు బాలురకు కూడా పాఠశాలలో అవగాహన కల్పించాలన్నారు. పబ్లిక్ ప్రదేశాల్లో, బస్టాండ్లు, మార్కెట్ పరిసర ప్రాంతల్లో షీటీమ్‌లు నిరంతారం పని చేయలన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అదికారి సభిత, సఖి కేంద్రం అడ్మిన్ లక్ష్మీ, బాలల పరిరక్షణ కమిటి చైర్మన్ ధనలక్ష్మీ, డిఎమ్‌హెచ్ఓ జూవేరియ, డిఆర్‌డిఓ శ్రీలత, మెప్మా పీడి రవీందర్, ఎసిపి మాధవి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పనులు పూర్తి చేయాలి.. నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించం : ఎమ్మెల్యే

**- సాదాసీదాగా మున్సిపల్ సమావేశం**



**కోరుట్ల, ప్రభాతవార్త:** మిషన్ భగీరథ పనుల్లో తీవ్ర జాప్యం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఊపేక్షించబోమని కోరుట్ల ఎమెృల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో మున్సిపల్ సాధారణ సమావేశ సాదాసీదాగా సాగింది. ఈ సమావేశంలో 29అంశాలను ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ముఖ్యమంగా మద్దుల చెరువులో గుర్రపు డెక్క తొలగించేందుకు రూ. 14లక్షలు, నగరవాటిక అభివృద్ధికొరకు పలు పనులు చేపట్టుటకు రూ. 40లక్షలు, వార్డులో డ్రైన్ స్లాబ్ కల్వర్ట్స్ మరమత్తుకు రూ. 5లక్షలతో పలు అభివృద్ధిపనులకు కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. కాగా విద్యుత్ శాఖ లైన్‌మేన్ రవితేజ సరిగా విధులు నిర్వహించడం లేదని, మీటర్లు కేటాయించే విషయంలో డబ్బులు అడగుతున్నారని కౌన్సిలర్లు ఎమ్మెల్యేకు తెలుపగా, స్పందించిన ఎమెృల్యే ఎస్ఈకి చర్యలు తీసుకోవాలని సూచించారు. చైర్మెన్ ఛాంబర్‌లో మాట్లాడుతూ మిషన్ భగీరథ పనులు సరిగా సాగడం లేదని, ఈ విధంగా పనులు చేపడితే ఎప్పటి వరకు తాగునీరు అందిస్తారని మిషన్ భగీరథ అధికారుల పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ ఉన్నతాధికారులతో మాట్లాడి పనులు త్వరిగగతిన పూర్తి చేశామని హుకుం జారీ చేశారు. ఈ సమావేశంలో వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, మున్సిపల్ కమీషనర్ ఎండి.అయాజ్,డిప్యూటీ డీఈఈ అభినయ్, ఏసీపీ శ్రీనివాస్‌రావు, ఏఈ లక్ష్మీ, మేనేజర్ శ్రీనివాస్, ఆర్ఓ తిరుపతి, సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్,మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.



# జమ్మికుంట రైల్వేస్టేషన్ సందర్శించి తనిఖీ చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్

**- రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్‌ను కలిసి పలు రైల్వే సమస్యలపై వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి**

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలోని రైల్వే స్టేషన్‌కు శుక్రవారం సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ సందర్శించి తనిఖీ చేశారు. జమ్మికుంట రైల్వే స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మూడవ రైల్వే నిర్మాణం, ఎల్ఈడీ స్క్రీన్, (20కెవి) సోలార్ పవర్ ప్లాంట్, ఇనాగ్రేషన్, రైల్వే క్వార్టర్స్ పరిశీలన, రైల్వే ప్రాంగణం తనిఖీ చేసిన జీఎం అరుణ్‌కుమార్ జైన్, ప్రయాణికుల సౌకర్యాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. జమ్మికుంటలో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ళను ఆపాలని జీఎంకు వినతి పత్రం ను ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అందజేశారు. జమ్మికుంట పట్టణ ప్రముఖులు వారిని కలిసి జమ్మికుంట రైల్వే స్టేషన్‌లో మరికొన్ని ముఖ్యమైన రైళ్ల ఆపాలని వినతి పత్రాలు అందించారు. స్టేషన్ పరిసరాలను మూడవ లైన్ నిర్మాణ పనులు, కార్యాలయాలను సిబ్బంది పనితీరును పరిశీలించారు. జీఎం అరుణ్‌కుమార్, జాయినింగ్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరాం శ్యాం, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, 20వ వార్డు కౌన్సిలర్ దేశిని రాధా సదానందం లు కలిసి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌తో మాట్లాడుతూ... జమ్మికుంట రైల్వే స్టేషన్ దాదాపు 150 గ్రామాలకు అనుసంధానించబడి ఉందని, ఇక్కడి నుండి ప్రతి రోజు వేల సంఖ్యలో ప్రజలు సుదూర ప్రాంతాలకు ప్రయాణం చేస్తారని, జమ్మికుంట రైల్వే స్టేషన్‌లో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ళను ఆపాలని దాని వల్ల రైల్వేకు ఎక్కువ ఆదాయం వస్తుందని అన్నారు. అదే విధంగా రైల్వే స్టేషన్ పక్కన మున్సిపల్ రోడ్ వెడల్పు చేయుటకు అనుమతించాలని జమ్మికుంట రైల్వే స్టేషన్‌లో లిఫ్ట్ సదుపాయం కల్పించాలని జీఎంని కోరారు. సానుకూలంగా స్పందించిన సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఈ సమస్యలపై ఒక నివేదికను ఏర్పాటు చేసి సమస్యలను త్వరలోనే పరిష్కారం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, ఎంపిపి మమత దుర్గాప్రసాద్, జడ్‌పిటిసి శ్రీరాంశ్యాం, వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, జమ్మికుంట కౌన్సిలర్‌లు సర్పంచులు, ఎంపిటిసిలు, టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

